Estd. 1930.

"Zamin Ryot", Nellore.

A National Kisan Weekly.

R. No. M. 3152.

8 పేజీలు అణా:

జమీన్ రైతు

సంపుటం 13
సంచిక 21

శుక్రవారము : నెల్లూరు : 22—5—42

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

నెల్లూరు గలాటాలు

—మా విలేఖరి.

కలెక్టరు ప్రకటన

మహమ్మదీయులును, హిందువులును చాలా మంది తమతమ ఇండ్లవద్దగాని, సమీపములోగాని పోలీసు బందోబస్తు ఏర్పరచవలెనని నన్ను కోరియున్నారు. ఇటువంటి ప్రార్థనలన్నిటిని నెరవేర్చుట నాకిప్పుడు అసాధ్యము.

పౌరులకు నేను తిరుగా తెలియజేయునదేమనగా అచ్చటచ్చటజరుగు ఘాతుకచర్యలు పూర్తిగా నిలిచిపోవుటకు దౌర్జన్యముగాగాని ప్రతీకారముగాగాని యెడతెగని కలహమును సాగించుచుండకుండను యిరుమతములలోని పెద్దలు తమ కట్టుదిట్టములలో నుంచవలయును. ఉపద్రవములకు లోనగువారిపై జాగ్రత్తచర్యలు తీసికొనుటకు పెద్దలు పోలీసువారికి తోడ్పడవలయును.

ఏ ఘాటైనను యిరుమతములవారికి యీ వివాదము రాయభారము వలనను, రాజీవలననూ పరిష్కరింప బడవలసినదేగాని, యిట్టికొట్లాటలు రాకుండజేయుటకిప్పుడున్న స్వభావము నేమాత్రము మార్చుకోవలెననియు యిరుతెగలలోని వివేకవంతులు స్పష్టముగా గ్రహించినారని నా నమ్మకము.

ఇట్లు,
బి. డబ్ల్యు. డే.
జిల్లామేజిస్ట్రేటు

*

హిందూమహాసభ ప్రకటన

హిందూసోదరులెల్లరు నేటినుండి యెట్టియైన దుండగీండ్రు దుర్మార్గములకు కేసినప్పుడు ధైర్యముతో యెదుర్కొని వానిని పోలీసువారికి పట్టియిచ్చవలయునని కోరుచున్నాము.

*

సివిల్‌లిబర్టీస్ యూనియన్ ప్రకటన

యెక్కువసంఖ్యగల హిందువులు ఓర్పుతో శమనమునకు ఎవరైనా దుండగీండ్రు వస్తే పట్టియిచ్చి పోలీసుకు సాయపడుట చట్టసమ్మతము. ధయుద్ర కేకలు తిగిన బందోబస్తులో వెళ్ళవలెను. యితరుల దుర్మార్గము చేసినప్పుడు ప్రతివర్యాయ పూనుకొని చట్టప్రకారం చర్య తీసుకొనుట ఇరుమతములను గోరుచున్నాము.

—కొల్లప్రాడి అదిశేషారెడ్డి.

*

ఈవారం గలాటాలు

16.5.42 తేదీ:_ ఇత్తి శ్రీరాములుశెట్టి వెంకయ్య రామయ్య, 10 తేదీ ఒక మహమ్మదీయుని జట్కావిషయంలో దౌర్జన్యంచేశాడనే నేరంమీద అతన్ని ఈనెల బ్రెంచికోర్టులో అరెస్టుచేశారు. అప్పుడు స్కూల్‌గూడ ఉన్నాడని, సర్కిల్ కొట్టాడని, రామయ్యగారు నెల్లూరు సబ్ మేజిస్ట్రేటు కోర్టులో కేసుపెట్టాడని, అప్పుడు యీ దెబ్బలు సబ్‌మేజిస్ట్రేటుగారు చూచారని, బహుశా నోటుచేసివుంటారని, ఆకేసు డిప్టీమేజిస్ట్రేటు వద్దకు పంపినాడని తెలుస్తుంది. ఈ సందర్భంలో పెద్దఆసుపత్రివారు సర్టిఫికేటు ఇవ్వకపోగా విశ్వాసిని మద్రాసుకు పోయినాడని 19 తేదీ వార్త.

ఈ ఉదయం 9 గంటలప్పుడు చిన్నబజారులో కృష్ణయ్య యింట్లో రెండు తగలబడగా ఆర్పిరి.

17.5.42 తేదీ:_ ఉదయం 10 గంటలకు ట్రైన్పు రోడ్డు సారాయిఅంగడివద్ద ఒక హిందూపిల్లవాని చెయ్యి విరిచిరి.

ఈ సాయంత్రం హిందూమహాసభా సభ్యుడు డి. వేణుగోపాలుగారిని అరెస్టుచేసిరి.

*

ఒక మహమ్మదీయబండివాలా, రాగి అండాను బండిక్రిందకట్టి తెస్తుంటే సరుకూరాగేటువద్ద అది తెగి పడిపోగా అపహరించారని సుబేదారుపేట వాస్తవ్యులున్నూ మేదరవాండ్లున్నూ అయిన

1. సోముల నాగయ్య (సుబేదారుపేట)
2. నాగినేని వర్నయ్య (అల్లూరు)
3. నాగినేని అచ్చయ్య (అల్లూరు)

గార్లను అరెస్టుచేసి చోరీనేరం మోపారు. యీ అచ్చయ్య చాలా పేదవాడు. భార్యాబిడ్డలు ఉపవాసముంటున్నారు పాపం!

18.5.42:—ఉదయం 9.30 గంటల ప్రాంతంలో జండావీధి వాస్తవ్యుడు దావూద్‌మియ్యా, షేకు ఖాదర్ అనే మస్లిం జట్కాలోవచ్చి స్టోన్‌హౌసుపేట, కోమటివారివీధిలో ఎర్రపల్లి చిన్నయ్య అంగట్లో సామానుకొనుక్కొని డబ్బు యిస్తుండగా జట్కావానిని, దావూద్‌మియ్యాను యిద్దర్ని కర్రతో కొట్టినారని అపవాదర్ధంలో ఆ యంగట్లోవారైన (1) పేటేటి సుబ్బయ్యశెట్టి, (2) సుర్రం చిన్నబ్రహ్మయ్యం శెట్టిగార్లనున్నూ, అక్కడవున్న రెండుబజారుల ప్రక్కనున్న దుకాణాలవారు దొర్లరెండు ఉండేవారిని అంగడికి — (3) నాతా వెంకటకేశయ్యశెట్టినిన్నీ పప్పులవీధి వాసి (4) గుత్తి రామయ్యన్ను (బలిజ) అరెస్టుచేసిరి. 19 తేదీన ఈకేసుసందర్భంలో ప్రద్యుమ్న నారాయణస్వామిని గూడ అరెస్టు చేసిరి. పిన్నకోట పెదబాబు పరారి అయినాడంటారు పోలీసులు.

ఈ 5 మందిని నెల్లూరు డిప్టీమేజిస్ట్రేటువద్ద ఆత్మకూరుమకాంలో హాజరుపెట్టిరి.

*

హిందూమహాసభ మరొకకార్యదర్శి యంపీ యల్ లక్ష్మీనరసింహస్వామి వచ్చినవారు అయినందువల్ల తాను నిరుటుండంగా తీవ్రంగా పోతున్నానని, నాలుగుమూసాలు రానని, అందువల్ల కార్యదర్శిత్వానికి రాజీనామా యిస్తున్నానని వ్రాస్తున్నాడు.

*

నెల్లూరుజిల్లాబోర్డు సౌకర్యసంఘంవారు 17 తేదీ కూడి, తామున్నూ ఒకవిధంగా పబ్లిక్ సర్వెంట్లను గనుక తమ్మునూడ ప్యూనిటివ్ పన్ను నుండి మినహాయించమని తీర్మానముచేసిరి.

*

ఆంధ్రపత్రిక విలేఖరి కోట్రాఅదిశేషయ్యగారు 19 తేదీ ఉదయం 8.30 గంటల ప్రాంతంలో భారతికేఫ్‌లో కాఫీపుచ్చుకొని వుండగా ఎవరో హిందువులువచ్చి సర్కిల్ యిన్‌స్పెక్టరు వత్తి రామయ్యను కొట్టినవిషయం ఆంధ్రపత్రికకు వ్రాయలేదని అడిగినట్లున్నా, ఆ విషయంలో ఘర్షణ వచ్చి ఆదిశేషయ్యను కర్రతో కొట్టబోయినట్లు ఆదిశేషయ్యగారు పోలీసుకురిపోర్టు చేశారు. పోలీసు లేవటాకుతో వచ్చింది. ఆ కొట్టబోయిన వ్యక్తిని ఆదిశేషయ్య పోల్చలేదు. ఇక్కడ లేడన్నాడట. డి. యస్. పి. గూడా వచ్చాడు. మనం చెప్పలేకపోతే, వ్యక్తిని చూపలేకపోతే పోలీసుమాత్రం ఏం చేస్తుంది.

... ...

కాపువీధి నెల్లూరు సీతారెడ్డియిల్లు ఏ సందర్భంలోనో ఈసాయంత్రం నర్సికేశారట.

*

పెద్దబజారులో కంభం అంకయ్య యింటికి వుత్తరంగావుండే పెంజెం వెంకటచలంగారి తాలూకు ఒకయిల్లు, 4 కొట్లున్నూ, మార్కెటు ఎదుటినపలమున్నూ, మహమ్మదీయులకు అమ్మివారు. దీన్తోచుట్టుప్రక్కల హిందువులకు మరీ భయం హెచ్చింది.

శెట్టి బావిలోపడ్డాడు.

నెల్లూరు సౌకర్యసంఘమునకు భూస్వామియైన ఒక దుకాణదారు పబ్బిశెట్టి రామయ్యశెట్టి, 21 తేదీ ముత్తుకూరుగేటువద్ద యింజనీరింగ్ ఆఫీసుకు దగ్గర తిట్టు కయ్యలలోవుండే బావిలో స్నానానికి పోయి ప్రమాదవశాన బావిలోపడి చనిపోయినాడు.

ముస్లింలీగు జాబు.

24.4.42 తేదీ జమీన్‌రైతులో సంద్రుతమ్ముకొనే హిందూస్త్రీని మహమ్మదీయులు కొట్టారని స్త్రీలలోకి పోవడం ఏసంఘానికి తగదని, విమర్శించాము.

దీనికి జవాబుగా ముస్లింలీగుసెక్రటరి 28.4.42 తేదీన ప్రకటనార్థం మాకొకలేఖ వ్రాశారు. దానిలో హిందువులు ముస్లింస్త్రీలపట్ల యింతకుముందు ఎన్నో అత్యాచారాలుచేశారనే మొదలగు విషయాలున్నవి.

ఈ ఉత్తరాన్ని హిందూమహాసభ ప్రెసిడెంటుగారికి 9.5.42 తేదీ పంపుతూ వారికి మేమొక జాబువ్రాశాము. ముస్లింలీగువారి ఉత్తరంలోని విషయాలను విచారించి అట్లా హిందువులు ముస్లింస్త్రీలపట్ల అపచారం జరిపివుంటే దాన్ని గర్హిస్తూ హిందూమహాసభ ప్రెసిడెంటు స్టేటుమెంటు ఇవ్వవలెను. అట్లాయిస్తే ఆ స్టేటుమెంటు, లీగువారి జాబు రెండు ఒకేమారు ప్రకటిస్తామని, స్త్రీలవిషయంలో ఏ సంఘమైనా మర్యాదగా ప్రవర్తించడం అవసరమనీ వ్రాశాము.

దీనికి హిందూమహాసభవారినుండి యింతవరకు జవాబులేదు. జిల్లాహిందూమహాసభ సెక్రటరిగారిని స్వయంగాగూడా చూచి చెప్పాము. కాని లాభించలేదు.

పోనీ సమాధానమివ్వకున్నామానె. లీగువారి జాబుపైనా చెప్పలేకపోతే ఆదైనా ప్రకటిస్తామని చెప్పాము. కాని అదీ చెప్పచేయలేదు.

ఈ విషయంలో హిందూమహాసభవారి ప్రవర్తన ఏమీబాగాలేదు. విచారించకుంటేమానె, స్టేటుమెంటు యివ్వకుంటేమానె, లీగువారి ఉత్తరానికైనా నాయచేసి మాకుపంపడం కనీస ధర్మమని హిందూమహాసభవారికి విన్నవిస్తున్నాం.

—సంపాదకుడు.

నెల్లూరుజిల్లా యుద్ధకమిటీ.

రేపు 23 తేదీ ఎల్. పి. హాలులో 5 గంటలకు కేపెటల్ వార్‌ఫ్రంట్ ప్రారంభోత్సవం జరుగుతుంది. బి. డబ్ల్యు. డే ఐ. సి. యస్. జిల్లా కలెక్టరుగారు అధ్యక్షతవహిస్తారు.

యరగుడిపాటివారి సత్ర జీర్ణోద్ధరణార్థం 21-6-42

బొబ్బిలి నాటకం

సా॥ 6 గం॥కు నెల్లూరు పురమందిరాన

పాత్రధారులు:

రంగారావు : శ్రీ వై. వి. రావు, నరసింహరావు : శ్రీ స్థానం నరసింహారావు
పాపారాయుడు : వై. వి. సుబ్రహ్మణ్యం అయ్యంగార్ (ఆర్టిస్టు), జిమ్మీ : శ్రీమతి గిలుగూరు
రామానుజయ్యంగార్ M. A. L. T., హైదర్‌జంగ్ : బెంగుళూరు రంగనాథ—
అయ్యంగార్, మల్లమ్మదేవి : పుష్పమ్మ (సినిమాతార)

టిక్కట్లు: రు 10, 5, 3, 2, 1, 12 అణాలు.

"ప్రాథమికవిద్య"

—వి. యస్. వెంకటనారాయణ, యం. ఏ. బి యి. డి.

(మనుబోలు బోర్డు మిడిల్ స్కూల్ వార్షికోత్సవ సందర్భమున 10-5-42 నాడు ఇవ్వబడిన ఉపన్యాస సారాంశం)

మన దేశములో అవిద్య ప్రబలియుంది. చదివిన వారిసంఖ్య ఇతర దేశములతో పోల్చి చూచినట్లయితే మన దేశంలో చాలాతక్కువగా కనుబడుతుంది. ఇది మిక్కిలి విచారకరమైన విషయం. ఈపరిస్థితికి ముఖ్యకారణం మన దేశంలో ప్రాథమిక విద్యకు సరియైన ప్రోత్సాహంకాని ప్రచారంకాని కావలసినంత ఉండకపోవడమే కాకుండా బోధింపబడు ఆ అరకొరవిద్యయైనా భూపానికైనా ఉపయోగం లేకపోవడమే. మానవునికి ప్రాథమికంగా ఆహారము, ఇల్లు, వృత్తి, సంఘము, భాష అనే ఈ ఐదు అంకాలూ అవసరమైయున్నవి. వీనిని సమగ్రంగా బోధించి ప్రజాసామాన్యాన్ని శాస్త్రీయమైన పౌరులనుగా తయారుగా చేయునట్టి విద్యయే ప్రాథమికవిద్య. మన దేశంలో ప్రాథమికవిద్య ప్రాయికంగా గ్రామసమస్యగా, ఉంటుంది. ఎందువల్లనంటే దేశానికంతా నూటికి 13 మంది మాత్రమే పట్టణాల్లో ఉంటున్నారు. మిగతా జనం పల్లెల్లో ఉంటున్నారు. జనులలో నూటికి 75 మంది వ్యవసాయాన్ని 10 మంది పరిశ్రమలలో 15 మంది వ్యాపారాలలో వృత్తిగా కలిగియున్నారు. అందువల్ల గ్రామానికి సంబంధించి వుంటేనే కాని ప్రాథమికవిద్య తన ఆశయాల్ని పరిపూర్తి చేయలేదు. ప్రస్తుత ప్రాథమికవిద్య ముఖ్యముగా ఈవిషయాన్ని సరకుగొనడంలేదు. దేశంలో ఉండే ఈ 7 లక్షల గ్రామాల్లోనూ గ్రామపాఠశాలలుండి ప్రాథమికవిద్య బోధింపబడినట్లయితే అప్పుడు నిజంగా మనం విద్యావ్యాప్తి చేస్తున్నామన్న మాట. సాధారణముగా ప్రభుత్వ నివేదికలను చూస్తే ప్రాథమికవిద్యావ్యాప్తి మందగించి వుండడానికి కొన్నికారణాలు కనబడుతుంది 400 మిలియన్ల మందికి పాఠశాలలు ఏర్పాట్లుచేయడమనే పని దేశమంతటా దూరదూరముగా విసిరిపడి యుండే గ్రామాలలో కష్టం. పట్టణాల్లో ఒకనియమానుసారంగా పనులు జరగడమే కాకుండా తగిన వసతులుండి జనులకు విద్యయొక్క విలువలను తెలిసియుంటుంది. కాని గ్రామాలలో ఈవిధమైన సౌకర్యంలేదు. అని ప్రభుత్వం నివేదికలు వాదిస్తున్నవి. కాని ప్రాథమిక విద్యా [illegible] ను గమనించిచూస్తే ప్రాథమికవిద్య మందగించడానికి ప్రబల కారణం కనిపిస్తుంది. మొట్టమొదట 1832 లో హిందూదేశములో విద్యావ్యాప్తిచేసేప్పుడు కొంతమందికి ప్రత్యేకంగా ఆంగ్లవిద్య నేర్పిస్తే వాళ్లు తాము నేర్చుకొన్న విద్యను ఇతరులకు బోధించగలరు అనే ఉద్దేశముతో ప్రస్తుతం ఉండే విద్యావిధానమునకు పునాదివేశారు. తిరి వారే 1854 లో ప్రాథమిక విద్యావ్యాప్తి చేయాలి అన్నారు. 1888 లో హంటర్ కమిషన్ నివేదికలోగూడ ఈవిషయాన్ని నొక్కిచెప్పారు. 1904 లో ఇండియా ప్రభుత్వంవారు ప్రాథమిక విద్యకు ఇంకా అధికంగా డబ్బు ఖర్చుపెట్టాలని రాష్ట్రీయ ఆంశంగా ఈవిషయాన్ని ఎత్తుకోవలెనని ఒక తీర్మానము చేశారు. కాని ఇన్ని చెప్పినా ప్రాథమిక విద్యా వ్యాప్తికి ఏమీ కృషి చేయలేదు. ఏమీ జరుగలేదు. దీనినంతా చూచి స్వర్గీయ గోఖలే మహాశయుడు అప్పుడు 1911 లో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ బిల్ లో ప్రాథమికవిద్యను నిర్బంధముగా ఉచితముగా ప్రవేశపెట్టవలసింది అని తీర్మానము చేయ సంకల్పించెను. కాని ఈ ప్రయత్నము విఫలమైపోయింది. అప్పటినుంచీ ప్రాథమికవిద్యపై కొంచెం ఒక కన్నుచూపించారు ప్రభుత్వంవారు. పైన చెప్పబడిన అంతా లను గమనించితే ప్రభుత్వనైఖరిలోనే కాకుండా డబ్బునిమయంలో ప్రాథమిక విద్యకు కష్టంవచ్చింది అనిచెప్పవలసివుంటుంది. హిందూదేశపు మొత్తం జనాభాలో నూటికి 14 మంది స్కూలుకుపోతగిన వయస్సులో ఉండునట్లు మనము తీసికొనవచ్చును. వీరి విద్యావ్యాప్తికై అనుభవ్య సంవత్సరానికి ఒక్కొక్కరికి 10 రూపాయలు అని తేలుచున్నది. అట్లయితే మనకు సంవత్సరమునకు 560 మిలియన్ల (56 కోట్ల) రూపాయలు ఈ విద్యావ్యాప్తికి కావలసి ఉంటుంది. అంటే పాలుకు హిందూదేశంలో వచ్చేపన్నులపై ఆదాయంలో సగంభాగం ఇందుకే కావలసి ఉంటుంది. ప్రభుత్వం ఇంతఖర్చు పెట్టడానికి ఒప్పుకోదు. ఒక్కసారి ఖర్చుపెట్టినట్లయితే మరుసారి ఇంత మొత్తం అవసరం వుండదని ప్రభుత్వం గమనించలేదు. అంతగాడబ్బు అధికంగా కావలసి ఉంటే ప్రజలవద్ద అప్పు తీసుకొని ప్రస్తుతపు యుద్ధ బాండ్లలాగా వసూలుచేయవచ్చు. కాని ఈవేదు మార్గాన్ని అవలంబించకుండా నిర్బంధోచిత ప్రాథమిక విద్యకు బదులు ఉచిత ప్రాథమికవిద్యను అవలంబించి నిర్బంధము మాటను తీసివేశారు. బాలికా విద్యావ్యాప్తి అని అంటూ బాలికల సంఖ్య తగినంత లేకపోతే స్కూళ్లను మూసివేస్తామని, తగినంతమంది కడజాతివాళ్లు లేకపోతే గ్రాంటు ఇవ్వడంమాట సరేసరి రాకావడమే కాకుండా ఆపాఠశాలలను గవర్నమెంటు ఒప్పుకోజనిన్ని నిబంధనలు చలాయించారు. ఇంకా మునిసిపాలిటీలలో ఉండే ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి బడికి పోతగినవారిపేర్లు వ్రాసుకొని రావలసింది అని నిబంధన చేశారు. ఇలాచేస్తే చాలామంది పాఠశాలలకు వస్తారని ప్రభుత్వము ఆశ. కాని ఇతరదేశాలలో నిర్బంధాన్ని ఉపయోగించి ప్రాథమిక విద్యను వ్యాప్తిచేశారు. వారికేమీ అంతఖర్చుకాలేదు. ఒకవేళ ఖర్చుఅని పాలుమాలినట్లయితే దేశమంతా పాడైపోతుంది. ప్రాథమిక విద్యకు ఇప్పుడు వ్యయముపరిస్తున్న డబ్బుకొంచెం దండుగ అయిపోతున్నది. మొదటి తరగతిలో పిల్లలు క్రమంగా 5.వ తరగతి వరకూ రావడంలేదు. ఎడమంతరంలో వెళ్లిపోవడం సంభవిస్తున్నది. మొదటి తరగతిలో ఉన్నపిల్లలు రెండవతరగతిలో వుండరు. లెక్కలను తేల్చిచూస్తే ప్రతిసంవత్సరం స్కూలుకు రాగల వయస్సుగల పిల్లలసంఖ్య నూటికి మూడు హెచ్చుతూంది. ఈప్రకారం లెక్కచూస్తే మొదటితరగతిలో అందఱుపిల్లలనూ చేర్చడానికి 165 సంవత్సరాలు పడుతుంది. వీరందఱూ 5.వ తరగతికి రావాలంటే 2475 సంవత్సరాలు పడ్తుంది. ఇంతలో జనాభాబృద్ధి ఇవన్నీ చూచుకుంటే ఒకసంతతివారు పూర్తి విద్యావంతులు లవడానికి మన దేశంలో 8 సంవత్సరాలు పడుతుంది. ప్రస్తుతం ప్రజలలో ఒకవిధమైన అభిప్రాయం ఏర్పడి ఉంది. ఈ ప్రాథమికవిద్యవలన తమ పిల్లలు తమను ఏలాగూ చంకిరాదనిన్నీ పైపెచ్చు గ్రామాలలో ఉండడానికి వ్వా పట్టణాలలో వుండడానికే కోరుతున్నారనిన్నీ వారి అభిప్రాయం. వారి వృత్తికి పాఠశాలలోని చదువుకీ సంబంధం వారికి కనబడటంలేదు. అందువల్ల కొంతకాలం పాఠశాలకి పంపడం తరువాత ఇంట్లో నిలుపుకోవడం వారి ఆర్జనవల్ల పొట్టగడుపుకోటానికి ప్రయత్నించటం ఇలాగా పరిస్థితులు ఏర్పడింది. చదివిన కొద్దిమందికీకూడా ఉద్యోగాలులేకుండా పోవడం ఏర్పడుతూఉంది. ఇవన్నీచూచి ప్రజలు నిర్లక్ష్యభావంతో వుంటున్నారు. ప్రాథమికవిద్య మన దేశంలో వ్యాపించకుండా ఉండడానికి ఇది అతి ముఖ్యకారణం. ఈసమస్యా పరిష్కారానికే వార్ధా విద్యావిధానాన్ని శ్రీ మహాత్మాగాంధీగారు కనిపెట్టారు. దానిని అమలులో పెట్టినట్లయితే ఎంతో మేలు దేశానికి కలుగుతుంది. ఆయా ప్రదేశాలలోని వృత్తిని కేంద్రంగా పెట్టుకొని దానిమూలాన విద్యాబోధన అనుభవపూర్వకంగా చేయడం దీని పరమోద్దేశం. ఈవిధమైన పద్ధతి డబ్బు విషయాన్ని పరిష్కారం చేస్తుంది. అమెరికాలో మెక్సికోలో ఇలాంటి పాఠశాల మిరాకిల్ స్కూల్ అనే పేరుతో వుంది. అది పిల్లలచేతనే ప్రాయికంగా నడుపబడి వృత్తి పనులవలన పిల్లలమూలమున వచ్చిన ఆదాయంవల్ల జరుగుతూంది. బీహారు సంయుక్తరాష్ట్రాలలో ఈపద్ధతి ప్రకారమే విద్యామందిరములను ఏర్పాటు చేశారు. కాని ప్రస్తుతం మద్రాసు రాష్ట్రంలో కోయంబత్తూరులో దీని ప్రకారం తర్ఫీదు ఇచ్చు పాఠశాలను లేకుండాచేశారు. మచిలీపట్టణంలో మాత్రం ఇప్పటికీ ఈ పద్ధతిపై బోధచేయు ఉపాధ్యాయులను తయారుచేయు పాఠశాల వున్నది. దానికి లోకల్ బోర్డువారు తమ ఉపాధ్యాయులను పంపిస్తున్నా ఆపద్ధతి ప్రకారం విద్యాబోధ కావించడానికి అవకాశం లేక పోవడంవల్ల ఈ శిక్షణశాల నిరుపయోగంగా వుంటున్నది. ప్రాథమికవిద్య మందగించడానికి ఇంకొక కారణమున్నది. అది ఉపాధ్యాయుల స్థితిగతులు. వీరికి జీతములు చాల తక్కువ. అదియూ నెలకు సరిగా ముట్టదు. బోర్డుపాఠశాలల ఉపాధ్యాయులకైనా 2 నెలల కొకసారి ఆలస్యముగా ముట్టడం పరిపాటి. ఇక ఉపాధ్యాయులకు విద్యాబోధపై ఉత్సాహం ఎట్లుంటుంది? చిన్నవాటి విద్యను బోధించే ఉపాధ్యాయులు అఖండులుగా ఉండాలి. చిన్నవాటి చదువు మిక్కిలి ప్రాముఖ్యంచెంది ఉన్నది. చిన్నినాటి వ్రాలు శిలపూరిచిన్రాలు అన్నది మన మెఱిగిన విషయమే. జీతము తక్కువ అదియూ ఆలస్యముగా చేరుట. అందువల్ల ప్రాథమిక ఉపాధ్యాయులు పొట్టకూటికై అల్లాడవలసి ఉన్నది. అంతియేకాక విరామము అనేది లేకుండా ఉదయమునుంచి సాయంత్రము వరకూ విద్యాబోధ కావింపవలసి వున్నది. అలసటవల్ల పాఠములు సరిగా చెప్పలేక పోవుచున్నారు. వీరికి సామాన్య విజ్ఞానము అభివృద్ధి పొందడానికి తగిన అవకాశాలు లేవు. కనీసపక్షం ఒక పత్రికైనా తెప్పించుకోవడానికి వీలులేదు. ఈ విధంగా వుండడంవల్ల గ్రామములో వీరికి హోదాలేకపోతున్నది. కాబట్టి గ్రామస్థులు శ్రద్ధవహించుకొని సంఘములో ఉపాధ్యాయునికి ప్రత్యేక గౌరవస్థానమునిచ్చి సహాయము చేసిన నేకాని ప్రస్తుతముండేది ఆరోగ ప్రాథమికవిద్య అయినా పిల్లలకు అంటదు. వయోజనవిద్యా సమస్య ప్రాథమికవిద్యపట్ల తగు శ్రమ తీసుకొన్నచో కలుగనే జాలదు.

పంజాబ్ మెయిల్ ప్రమాదం

16 వరాత్రి కరాచీనుండి పంజాబ్ కుపోతుంం మెయిల్ 150 మైళ్లు గడచిపోయినతర్వాత రైలుపట్టాలు పూడదీసివున్నందున అర్ధరాత్రివేళ బండిపడినది. 200 మంది హర్ జాతి బందిపోటుదొంగలు ప్రయాణీకులపై తుపాకులుప్రేల్చి దోచుకున్నారు. ఈసందర్భంలో 24 మంది మరణించినది, 30 మందికి గాయాలు తగిలాయనివార్త.



డోంగ్రేగారి బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను, బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

యస్. కె. వేలు & సన్సు

(గడియారాలు - కంటిఅద్దాలు)

ఎలక్ట్రిక్ క్లాక్సు, గోడగడియారాలు, చేతిగడియారాలు, చేతిలో ఉంచుకునే మున్నగు అన్నిరకముల గడియారాలు, కంటి అద్దముల రిపేరులు అన్నీ మావద్ద దొరుకును.

యస్. కె. వేలు అండ్ సన్సు,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

నమ్మకమైన

నగలదుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, కొత్తరకాలు.
వీటికి ప్రసిద్ధికెక్కిన
★ అంగడి ఏది?

గుండాల వెంకట
సుబ్బారెడ్డి & సన్సు
చిన్నబజారు :: నెల్లూరు.
(బ్రాంచి - ట్రంకురోడ్డు, నెల్లూరు)

కుష్టు బొల్లి : వగైరా

కుష్టు, బొల్లి మేహరోగములు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణీ డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, దబ్బు, తిమ్మిర్లు వ్యాధులలో గ్యారంటీగా కుదుర్చును. కా॥ కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. యింతకుమించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 8-0-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు
183 కాకర్లవారివీధి, నెల్లూరు

గూడూరు తాలూకా రైతు మహాసభ

17 తేదీ చెన్నూరులో దిగ్విజయముగా జరుగుట

వీరరాఘవస్వామి, తిమ్మారెడ్డి, రామానాయుడు, జగన్నాథం గారల అమూల్య సందేశాలు.

—మా ప్రత్యేక విలేఖరి.

"శ్రీలక్ష్మి చెన్నలరారు, భూసతిమణీ
చేర్పుక్కురై పంట ధా
రాళంబై ఘనభోగభాగ్య సుఖదం
బై యొప్పు చెన్నూరు[?]"

అన్నాడు ఒక కవీశ్వరుడు. అది వెనకటిమాట. ఇప్పుడో గూడూరు చెన్నూరు నీటి తకరారు చేతను, దేవాంగులకు నేతలు లేమిచే ఆగర్భ దరిద్రంచేతను, మైకా కూలీల ఆకటిమంటలచేతను, హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలవున్నా లేకపోయినట్టే అనే దుర్గతిచేతను, ఒకరికొకరికి పొత్తులు లేని పల్లెటూళ్ల సౌభాగ్యంచేతను, మరిసిపోతున్నది ఈ చెన్నూరుగ్రామం. గూడూరుతాలూకా రైతు మహాసభ చేయాలనుకున్నారు నిజంగా ప్రజాసేవ చేద్దామనే ఆతురతతో సి. వి. సుబ్బయ్యలాంటి కొందరు యువకులు. పాపం! ఈయువకులకు టక్కూటిక్కూ ఏమీ తెలియదు. అంగుపల్లె ప్రతి పల్లెటూళ్లోను తిరిగి కంఖారావాలుచేసి చెవులు గింగురుమనేట్టు చేస్తే వచ్చారు సాదేశీలమంది[?]. అంటే రైతులు రాలేదని మీరు అనుకోకండి. వెనకటి సభలకంటే తీసిపోలేదు. కాని యువకులు తీసుకున్న శ్రమకుదగ్గ ఫలం రాలేదు.

ముందుగానే అక్కడ పాకిస్థాన్ తీర్మానం వస్తుందనీ, నాగపూరు కిసాన్‌సభ తీర్మానం వస్తుందనీ ఏమేమో ప్రచారం సాగింది. నిజంగా ప్రజలకు వ్యతిరేకమైన తీర్మానం రాకుండా చెయ్యాలనుకుంటే ప్రజలు ఎక్కువమంది వచ్చి సభలో పాల్గొని అట్టివిలేకుండా చూడాలెగాని మొదలే రాకుంటే తమకు వ్యతిరేకమైన తీర్మానాలు తమ పేరుతో ప్యాస్ గావా? సుద్దేటి వీరబ్రహ్మ్యంగారొక్కరొచ్చి పాకిస్థాన్ వ్యతిరేక తీర్మానాన్ని ఏకగ్రీవంగా అంగీకరింపలేమకొని వచ్చాడే దానికేమంటారు? అతను రాకపోతే ఆతీర్మానం అక్కడ రానేరాదేమో?

ముఖ్యరైతులు రాకుండ దానికి కారణం వెంకట్రామిరెడ్డిగారు ఏం చెప్తాడంటే వెనక రైతుసంఘమనేది ఒకటి ఉంది సుద్దిగానో, కుంటిగానో. ఆహ్వానసంఘం కూడేమందు వారికి తెల్పలేదు అంటాడు. నిజమే. వెనక ప్రాథమిక సభ్యత్వం లేదు. లేకపోతే ఏ వెంకట్రామిరెడ్డిగారి వంటి ఉదారులో డబ్బు వదలగొట్టుకొని ఏ మంత్రులనో, ఏ పెద్దలనో పిలువకపోస్తే ఏ దెబ్బ పిచ్చితోనో, ఏ కాల్యాలు కంఠలు ఆశతోనో, మొగమోటంతోనో, వేడుకలకోసమో, అధికార్లకు చెప్పుకుందామనో వచ్చేవాళ్లు. ఈవాడు అట్లాగాదు ప్రతివాడు సకాలంలో అణాగట్టి సభ్యుడుకావాలె. ప్రతి నూరుమందికి వక సభ్యుడు వంతు యావద్భారత రైతుసభకు సభ్యులు రావాలె. ఈవిధంగా అంగనిర్మాణం ఏర్పడి భారతదేశమంతటా రైతుసంఘాలు స్థాపించి పని చేస్తువి. అది సక్రమంగా ఆగ్రంకాలేదున, కొత్తయినందున, మన అమాయకులైన రైతులు యింకా తెలుసుకోలేకున్నారు. కావున ఇప్పుడు జరిగిన సభానిర్వాహకులు పొరపాటుపడలేదు. కాని రాజకీయదురుద్దులు, స్థానికసందర్భాలు తెలియని పొరపాటు వుండవచ్చు.

కావున వెనకటి రైతుసంఘంవారికి మా సూచన ఏమిటంటే తిరుగా ... ఒకటిచెట్టి దానిలో ఇరువురు చేతులుగలిపి పని చేయవచ్చు. తాలూకా రైతుసంఘ యెన్నికలు కూడా ఇంకా జరగలేదు. కాబట్టి తాము యెవరైనా ఆ సంఘంలో వుండాలంటే యువకులు అట్టివారిని తెచ్చిపెట్టడానికి సంసిద్ధంగా ఉన్నారు. మొత్తానికి రైతుసంఘం బలవత్తరంగా బలిసి కార్యవిధానం చక్కగా నడవాలసిందే కాని, వ్యక్తుల ఆధిక్యతకోసం ఈ సంఘాలుండలేదు, ఉండవు. కావున అట్టి పొరపాటు అభిప్రాయం ఎవ్వరూ పడకూడదు.

సభాకార్యక్రమం

నాయకులరాక:- నాయకులలో తిమ్మారెడ్డిగారుమాత్రం వచ్చారు. చేగిరెడ్డి బాలిరెడ్డిగారు తీవ్రజ్వరంతో వంగోలు ఆసుపత్రిలో వున్నందున వారు రాలేకపోయ్యారు. మదనపల్లి రాటకొండ నారసింహారెడ్డిగారు అవాంతరకారణాలచే రాలేకపోయ్యామని వ్రాశారు. జిల్లాబోర్డు అధ్యక్షులు వంగల్లు కోదండరామరెడ్డిగారు ఇతర ప్రోగ్రాం మూలకంగా వచ్చినందుకు గ్రామస్థులు సంతోషపడ్డారు. గోపాలురెడ్డిగారు ఆ నరే వూళ్లోలేడు. అందువల్ల రాలేదు.

పతాకోత్సవము.

9 గం॥కు పతాకోత్సవం శ్రీ పి. కు పాటి వీరరాఘవస్వామి గారిచే జరుపబడెను.

విషయ నిర్ణయసభ.

ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 4.30 వరకు విషయ నిర్ణయసభ దీర్ఘంగా జరిగినందున మహాసభ ఆలస్యమైంది.

మహాసభ.

సా॥ 6 గం॥కు నాటకహాలులో సభ ప్రారంభమైంది. షుమారు 5, 6 వందలమంది రైతులువిచ్చేసిరి. నెల్లూరునుండి కె. యల్. నారాయణరావు బొమ్మా శేషురెడ్డి, ఇప్పా చెంచయ్యవగైరాలున్నూ, నాయుడుపేటనుండి కెట్టిపల్లి కోటయ్య, వేమూరు సుబ్బారెడ్డి వగైరాలున్నూ, గూడూరునుండి ఇప్పా రామయ్య, మోపాటి రాఘవరెడ్డి వగైరాలున్నూ, సభనలంకరించిరి. మహాసభ ఆలస్యమైనందున ఇతర అవసరపనులచే పెనుబోలు వెంకట్రామిరెడ్డిగారున్నూ, ప్రెసిడెంటు కోదండ రామిరెడ్డి, కె. యల్. నారాయణరావు గార్లున్నూ ముందుగ వెళ్లారు.

ముందు రైతుగీతాలు చెఱువు శ్రీనివాసులు, శ్రీరాములుగారలు పాడిరి. తర్వాత పోటీ రైతుగీతాలు చాలామందిపాడిరి. అధ్యక్షులు తిమ్మారెడ్డిగారు కూడా కమ్మగాపాడిరి. (వీరు బహుమానం పద్దన్నారు.) వీరిలో గెలిచినవారు (1) గూడూరు బెజవాడకృష్ణయ్య, (2) జే. రామచంద్రారెడ్డి (గూడూరు), అమలాపురం మాణిక్యారావు (అమలాపురం - ప్రస్తుతం చెన్నూరు). (3) చెఱువు శ్రీ ... (నాయుడుపేట) ... గెలుపొందినవారికి పుస్తకాలు బహూకరిస్తారట.

తర్వాత ఆహ్వానసంఘాధ్యక్షులు సి. వి. సుబ్బారావుగారు రైతులను ఆహ్వానిస్తూ తమ ఆ॥ సం॥ ఉపన్యాసాన్ని చదివిరి.

పిమ్మట నెల్లూరు వెంకట్రామానాయుడు సభాప్రారంభోత్సవం జరుపుతూ పూర్వం భారతదేశ ఐశ్వర్యాన్నిగూర్చియు, నాగరికతను గూర్చియు, పల్లెటూళ్లయందుండిన సామాజిక జీవితాన్ని గూర్చియు చెప్పుతూ, నేటి అశాంతికంతా కారణం వ్యష్టిజీవనంవల్ల ఏర్పడ్డదేననియు, ఏదేశంగాని శాంతివంతంగా వుండాలంటే సామాజికపద్ధతి అవసరమనియు, అట్టిది రష్యాలో ఉండబట్టి అందరూ దాన్ని పొగడుతున్నారనియు, రష్యాపద్ధతంటే అందరికి ఏమో కొత్తగా వుంటుందిగాని అది పూర్వం మన పల్లెటూళ్లలో ఉన్న సమిష్టిజీవనమేగాన భయపడనవసరం లేదనియు, అవిధానంతప్ప మరొకటి శాంతిని ఇవ్వజాలదనియు చెప్పిరి. అయితే రష్యాపద్ధతిని మనం అనుసరించనక్కరలేదనియు, పూర్వం మనదేశ పల్లెటూళ్ల సామాజికపద్ధతి ఎట్టిదో తెలుసుకొని, ఇప్పుడు రష్యాలో ఏలాంటిపద్ధతివున్నదో తెలుసుకొని, మనదేశానికి, మన పల్లెటూళ్లకు ఏలాటి సామాజికపద్ధతి అవసరమో నిర్ణయించుకోవచ్చుననియు, ఇట్టి సమిష్టిపద్ధతిగాక వ్యష్టిపద్ధతి వున్నందువల్లనే స్వరాజ్యాలున్న దేశాల్లో కూడా అశాంతి వున్నదనియు, కావున రైతు కూలీల కవసరమైన స్వరాజ్యాన్ని నిర్మించుకోవలెననియు చెప్పిరి. (వీరి ఉపన్యాసం కేవలం భారతీయవిషయంగా వుండి చాలభారితంగా కూడా వున్నందున కేవలం రష్యా విషయమే లేక పోయినందునను, వెనకప్రక్కనుండి కాంగ్రేడ్స్ త్వరగా ముగించమని చీటీపంపారు)

తర్వాత అధ్యక్షులు తిమ్మారెడ్డిగారు యుద్ధాల వాటిస్వరూపాలు, సామ్రాజ్యతత్వాలు, రైతురక్షణసంఘాలు స్థాపించవలెననియు పాకిస్థాన్ విభజన కూడదనియు, ఆహారపదార్థాలు విరివిగా పండించమంటున్నారుగాని రైతుకు అవసర సహాయంచేసి తగినవసతులు కల్పించడం లేదనియు, ఇదే విషయాన్ని మార్కెటింగు ఆఫీసరుతో కూడా చెప్పినాననియు చెప్పిరి. ఒకమూల ఆహార పదార్థాలు విరివిగా పండించమని ప్రోత్సహిస్తూ ఒకమూల అధికారులు రైతులకు విపరీతంగా పెనాల్టీలువేసి నిరుత్సాహపరుస్తున్నారనియు, ప్రభుత్వాభిప్రాయాన్ని కూడా తెలుసుకోలేని ఉద్యోగిగణం దాపరించియున్నదనియు, ఇట్లే ఒకచోట (కదిరి తాలూకాలో కాబోలు) జమాబందిలో రైతులకు పినాల్టీలు అధికంగా వేయగా అగ్రికల్చరల్ డెమానిస్ట్రేటరువెళ్లి ఆ యధికారితో ప్రభుత్వాభిప్రాయాన్ని చెప్పి ఆ పెనాల్టీలు తీసివేయించాడనియు చెప్పిరి.

తర్వాత మండి జగన్నాథంగారు రష్యాలో రైతులు అను విషయాన్నిగూర్చి మాట్లాడుతూ రష్యాలో పూర్వం ఏవిధంగా ఉండేవదియు, 1914 యుద్ధంలో రష్యాపరిస్థితులు, కెయిజరు చక్రవర్తి పతనం, యుద్ధానంతరం జరిగిన రష్యా పరివర్తన, లెనిన్ నాయకత్వాన జరిగిన సమిష్టి జీవనపద్ధతి, రైతుకూలీరాజ్యస్థాపన, దానిలో ప్రథమంగా వుండిన చిక్కులు, స్థిరప్రభుత్వం ఏర్పడి ప్రజారాజ్యం అయినతర్వాత అక్కడ ఏర్పడ్డ సుఖజీవనం మున్నగు విషయాలు గూర్చి విపులముగా చెప్పిరి. తాను వ్యవసాయానుభవం ప్రత్యక్షంగా లేదనియు, పుస్తకాల్లో చదివిన దాన్నిబట్టి చెప్తున్నాననియు చెప్పిరి. (కేవలం రష్యావిషయం కావున కాంగ్రేడ్స్ వీరికి చీటీపంపక పోవడం సంతోషం)

తర్వాత పిడుగాటి శ్రీ ... రఘునాథస్వామిగారు (వంగోలు) తీర్మానాలను ఒకటొకటిగా చదివిరి. అన్నీ ఏకగ్రీవంగా ఆమోదింపబడెను. ఆ తాలూకాలో పల్లెటూళ్ల బాధలగూర్చియు, ముఖ్యంగా కృష్ణా వెంకటగిరి ఎస్టేటులోని కొన్ని గ్రామాలోని ఇబ్బందులగూర్చి ... చదివిరి.

సభ పూర్తి అయ్యేటప్పటికి రా॥ 10 గం॥లు అయినది.

ఈ సభ్యసదులకు భోజన, దక్షిణ, ఫలహారాదులను ఉచితముగా సమర్పించిన శ్రీ ఇందుపూరు వెంకురెడ్డి, వేపూరు వెంకురెడ్డిగార్లు వందన్యాలు.

ప్రాముఖ్యార్యంలో ప్రస్తావ్యం ఏమిటంటే జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారి ఆజ్ఞమేరకు గ్రామంలో అందరు కలకపోయినా ఇందుపూరు వెంకురెడ్డి, సుబ్బరాయులుశెట్టిగారలు బోర్డు స్కూలుకుగా మంచి పూరిళ్లు వేయించారు. 8 వ తరగతి పెట్టించాలని పౌరుల సంకల్పం. ప్రెసిడెంటు కోదండరామిరెడ్డిగారు తన వాగ్దానప్రకారం తాను సిద్ధంగా వున్నాననియు, విద్యాశాఖవారి అనుమతి కావలెననియు, వారితో కూడా మాట్లాడి తనశక్తికొలది సాయంచేస్తాననియు, మాటయిచ్చిరి. ఇది గ్రామస్థులకార్యం యీ రూపేణా జరిగిందని వారు సంతోషపడ్డారు.

జిల్లా రైతుసంఘ సెక్రటరీ మాజీ సెక్రటరీ మండి రాజన్ గారలుకూడ సభకువచ్చి కథ నడిపారు. గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి, చెన్నూరు కాంగ్రేడ్స్ పూర్తిగా చేతులు చేతులుకలిపి చాలా ప్రచారంజరిపి సభను విజయవంతంగా జరిపారు.

ఒక్కవిషయం మరచిపోయ్యాను. పతాకాన్ని గూర్చి నోడకుడు బొమ్మా శేషురెడ్డి గారు ఒక తమాషాచేశాడు. పోనీ ఆ కాంగ్రెసు పతాకం ఖద్దరుగా వుండకూడదా? అని. ఔను! అది ఆశేవకే. పల్లెటూళ్లు స్వయంపోషకంగా వుండాలె. రైతులు కూడాసుద్దా స్వయంకృషివల్ల సంపాయించుకోవాలె, అని చెప్తూ అందుకొక్కయీ కష్టదినాల్లో అందరూ అనుసరించవలసిన ఖద్దరు విషయంలో పొరపాటు ఒకడు ఆశ్చర్యమే. అది నిజంగా ఖద్దరుగాకపోతే బాలిరెడ్డిగారు పతాకోత్సవం జరిపివుండకపోయ్యేవారేమో?

ఇకనైనా మిత్రులు ఈవిషయాన్ని గమనించడం అవసరం. —— (18.5.42)

దయచేయుండి! ఒకేధర!!

మద్రాసునుండి వచ్చిన

సి. వి. కన్నయ్యశెట్టి & కో

359 ట్రంకురోడ్డు - నెల్లూరు.

అన్నిరకముల బట్టలను అనేకసంవత్సరములనుండి చేయుచున్న ప్రఖ్యాతి పొందినవారు వీరే.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారుచేయబడి యున్నవి. కేవలం ఆర్డరుయిస్తే ఎంటనే చేసి యివ్వగలము.

జమీన్ రైతు పత్రిక

సంవత్సరం చందా రు 4–0–0

అర్ధ సంవత్సరానికి[?] 2–4–0

చందాలుయివ్వని పెద్దలు

వెంకటగిరియిలాకా చాగలపల్లి వాస్తవ్యుడు పులి రాజగోపాలరెడ్డిగారు రు 5-5-4 లు చందా యివ్వాలి. జాబువ్రాస్తే జవాబుండదు. వి. పి. పంపితే వాపసువస్తుంది. అడిగితే ఇదిగో అంటారు. ఇది ఏంపెద్దమనిషితనమండి!

పత్రిక తెప్పించుకొన్నప్పుడు వచ్చినట్టు చందా చెల్లించాలి. కాదు ఫలానప్పుడు యిస్తానని చెప్పాలి. లేదా యివ్వలేనని ప్రాధేయపడాలి.

ఏమీ చెప్పకపోతే ఏం చెయ్యమంటారు?

రెడ్డిగారూ! దయయుంచి ఇకనైనా తమ చందా త్వరలో పంపప్రార్థన.

—మేనేజింగ్ ఎడిటరు.

చందాదారులకు మనవి

నాయుడుపేట తాలూకాకు ఎ. రామబ్రహ్మం
సూళ్లూరుపేట ,, పెరుబల్లి శేషయ్య
కాళహస్తి-పుత్తూరు ,, పురిణి ఆదెయ్య
గూడూరు ,, ఎ. శ్రీనివాసమూర్తి

గార్లను యేజంట్లుగా పంపుతున్నాము. తమ చందాలు వారిపరంగా యిప్పించి రసీదుతీసికొన కోరుచున్నాము.

—మేనేజరు.

విలేఖకులకు మనవి.

ఇంగ్లీషులో పంపే వ్యాసాలు ప్రకటింపబడవు తెనుగులో పంపాలి —ఎడిటరు.

బుక్కు-పోస్టులు పోస్టువారు వూడదీసి చూడడానికి వీలయ్యేట్టు కట్టవలెను. లేకుంటే పోస్టువారు ఎక్కువ చార్జి చేస్తారు. అట్టివి మేము తీసుకోక వాపసు చేయవలసివస్తుంది.

—మేనేజరు.

Postal Complaints

యల్లాయపాళెం పోస్టు

బ్రహ్మరెడ్డిపాళెం కవికొండల దువ్వూరు రామిరెడ్డిగారికి జమీన్ రైతుపత్రిక చేరడం లేదని మూడుమార్లు కంప్లెంటు చేశాడు. యల్లాయపాళెం పోస్టుమాస్టరుకు రెండుమార్లు వ్రాశాము. కాని లాభంలేకుండా వున్నది. యల్లాయపాళెం పోస్టాఫీసులకు విశేషపోస్టుమెన్ ఉండడు. కావున దారినపొయ్యేవారిచేత పంపడం వారెక్కడయినా పారవెయ్యడం జరుగుచున్నది. ఈ ఆఫీసుకు [illegible] మరొక [illegible] ఏమీ ఉపకరించడం లేదు.

ఇకమీదట క్రమంగా చేర్చనియెడల తీవ్రచర్య తీసుకోవలసివుంటుంది.

ఇందుకూరుపేట పోస్టు

ముత్తలు, రైస్‌మిల్ అడ్రసుతో ఇందుపూరు సుబ్బరామిరెడ్డిగారికి 6-3-42 నుండి జమీన్ రైతుపత్రిక పోతున్నది. రెండు నెలలకాలానికిగా 4 పత్రికలు మాత్రం చేరినవట. వీరు రెండుమార్లు కంప్లెంటు చేశారు. మేము కూడా పోస్టుమాస్టరుగారికి రెండుమార్లు తెలిపాము.

ఇకమీదట సక్రమంగా చేర్చనియెడల తెలిపితే తీవ్రచర్య పుచ్చుకొంటాము.

హాస్యకాండ

కరాచీలో [illegible] నుంచి [illegible] కు [illegible] పోతూంటే [illegible] ఆయుధాలతో వచ్చి అందులో వున్న ఒకపోలీస్ ఇన్‌స్పెక్టర్ని, అతనితో వున్న [illegible] లంచి జేసి ఆటన్నము కాల్చివేశారు.

జమీన్ రైతు

22-5-1942

నెల్లూరు మత కలహాలు

ఈ మహాత్మ్యానికి అంకురార్పణ అధికారులచర్యపై అసమ్మతిరూపేణా తే 22-9-41 దినాన ప్రారంభమైంది. ఇది పోలీసుల, హిందువుల మధ్యనే గాని హిందువుల, మహమ్మదీయుల మధ్యగాదు.

అప్పుడు హిందువులపై పోలీసుజులుం బాగా జరిగింది. దాని పర్యవసానమే ఆయా యకు రాలు, నిరపరాధులు వనిమ్మయుతు బాలి కపై పోలీసుకాల్పులు జరుగుట.

దానిపై ప్రభుత్వం కమ్మిటీ వి పిన్నీని విచారణకు పంపింది. వారు నెల్లూరువచ్చి 13-10-41 తేదినుండి 28-10-41 తేదివరకు విచారణజరిపి నివేదిక పంపిరి. దానిపై ప్రభుత్వము డిక్రీ [illegible] యనున తమపాలసీని మార్చుకొన్నది.

ప్రిష్టిలీవి చాగం జరుగుచున్న దినాల్లోనే తే 23-10-41 న ఒకహిందువును బారకాసులో మహమ్మదీయులు కొట్టుటతో హిందూ, మహమ్మదీయ ఘర్షణలు ప్రారంభమైనవి. అప్పటివరకు పోలీసు, హిందువుల మధ్యనే గాని, హిందువుల, మహమ్మదీయుల మధ్య ఘర్షణలేదు. తర్వాత యెన్నో కత్తిపోట్లు, మరణాలు, దెబ్బలు, ఇండ్లు దహనాలు ఎన్నెన్నో ఇరుసంఘాల్లో జరిగినవి, జరుగుచున్నవి. ఇదీ గతచరిత్ర.

మతసమస్యలకు సంబంధించినది: హిందువులడిక్రీ, దాన్ని అమలుజరుపుట మాత్రమే. అది న్యవహార పరము. అది అధికార్లు కావాలనుకున్నప్పుడు ప్రతియుద్ధుడు అడ్డుపడ్డా అమలు జరపడమూ, అధికార్లకు ఇష్టంలేనప్పుడు నిలపడమూ జరుగుతున్నది. ఆ విషయము అధికార్ల ఇష్టంమీద ఉన్నదిగాని, హిందువుల, మహమ్మదీయుల చేతుల్లోలేదు. కావున ఇరువురు అధికార్లకు చెప్పుకొని వారి తీర్పుపై పోవాలెగాని ఏ సంఘమూ ప్రభుత్వాన్ని ఎదిరించలేదు. కావున డిక్రీవిషయం వ్యవహారపక్షంగా అట్లు చేసుకోనుటగాని, లేక మధ్యవర్తుల ద్వారా రాజీగా పరిష్కరించుకొనుటగాని జరగవలెనే గాని అన్యవిధంగా యిది పరిష్కారంకాదు.

ఇక ఈ కత్తిపోట్లు, కొట్టుకోవడాలు, యిండ్ల దహనాలు ఎందుకో? వీటివల్ల మతిసమస్య పరిష్కారం కాగలదా. ఏ సంఘమైనా ధైర్యం పెట్టి లోపలుచుకోండాను నే వూహ ఇంతకు ముందున్నా గత 8 మాసాల అనుభవంతో అది పటాపంచలైపోయి వుండాలెగదా.

గతమేదో గతమే! జరిగిపోయింది. ఇకనైనా ఇరుపక్షాలు శాంతితో ఘాతుక కృత్యాల నుండి కాడిలమరలించాలె. లేకుంటే చివరకు ఈ ఘాతుకాలు ముదిరి పాడుకై బహిరంగ అల్లర్లు, దొమ్మీలుగా మారవచ్చును. దీనివల్ల ఏసంఘానికీ లాభంలేదు.

పెరికజరిగిన [illegible] కొరకు చెంపింపాలని [illegible] చేయాలని. - [illegible] ఆయా యినీలు చెప్ప బడిన్నాను. [illegible] కొట్టుకు [illegible] కొం దరు వచ్చారు. వందలకొలది యిండ్లు గవాద

హైనది. చేలకొలది తమకోసంపలుకుమలి తరతంపల ప్రాకుతున్నారు. వేలకువేలు తేమలకు రగిలబడి పోతున్నది. కూలీ నాలీ లేంచే జీవించు ఎందరో వట్టిపోతున్నారు. పైపెచ్చు ఈ సంవత్సరం 50 వేల రూపాయలు ప్యూనిటివ్ పన్ను విధింపబడ్డది. ఎందుకయ్యా భగవంతుడా! యీ మహోదారము రేడు యీ నెల్లూరుకు?

నాయకులుగాని, సంఘాలుగాని, సామాన్య జనాన్ని కట్టిబెట్టడం సులభంగాని, ఉపసంహరించడం సాధ్యంగాదు. నిజానికి నాయకులమీద రౌడీలకు పెత్తనముంది గాని, రౌడీల మీద నాయకులకు పెత్తనంలేదు. అందువల్ల నాయకుల ప్రకటనలు కాగితాలమీదనే గాని కత్తులమీద, కర్రలమీద సాగడంలేదు. ప్రజలను గుప్పెట్లో పెట్టుకొని కమిన్నలమీద నడిపేవాడెవడో వాడే నాయకుడు. ఇప్పుడు మనకుండే నాయకులు అట్లాగాదు. ప్రజలమాట వినకుంటే తమనాయకత్వం పోతుందే అని భయపడేవారు; దెబ్బ తీన్లుగా చేసేవారని దిగులుపడేవారు. కావున్నే సామాన్యజనం మీద వీరికి పలుకుబడిలేదు.

కావున దీనికి ఒక్కటేమార్గము. సంఘనాయకుల అనుమతి లేకుండా ఏమీ జరగకూడదని దుకాయిస్తేకముం, దానికివ్యతిరేకంగా నడిచినవాన్ని సంఘంబహిష్కరించడము, వారిమీద కేసులొస్తే తాము సంబంధం పెట్టుకోకుండటమూ జరగాలె. ఇరుయునుసంఘాల్లో జరగాలె. ఏదో ఒకసంఘంలో జరిగితేలాభంలేదు. ఈలాంటప్పుడు పోలీసులుగూడా నిష్పక్షికంగా మెలగాలె. అక్రమం చేసినవారిమీద మాత్రమే కేసులు పెట్టాలె. అవసరంగా ఎవర్నయినా కలిపితే అట్టివారివిషయంలో ఆయాసంఘాలు కోర్యం నుమ్మకోకపోతే నైతికంగా దెబ్బ తింటుని. కావున సంబంధంలేనివాన్ని కేసుల్లో చొప్పించకూడదు.

అయితే ఎక్కడనైనా ఒక అకృత్యం జరిగితే ఆముట్టుపక్కలవారు అరాడీని పట్టివ్వాలె. అట్లా పట్టివ్వకపోతే ఆముట్టుపక్కలవారు బాధ్యులు. అట్టివారి విషయంలో పోలీసువారు నిష్పక్షికంగా చేసే వ్యవహారాల్లో ఇరుపక్షసంఘాలు, ఆ నాయకులు, అధికార్లకు సాయపడాలె. అలాంటిసందర్భాల్లో పోలీసులు నిష్కపటంగా వ్యవహరించాలె. ఈవిధంగా ఆయితేతప్ప మరోవిధంగా ఈ యగ్ని చల్లారదు.

ఈవిషయంలో మరోమాట చెప్పాలె. ఈసర్కిల్ యిన్‌స్పెక్టరుగారియందు వర్తకపెదలు [illegible] పాపప్రభూతి లేదుగదా, అపనమ్మకంగా వుంది. పైవిధంగా పర్యవడపాలనుసంతే ఏవిధివార్చి మనకొర్ని బేసి పైవిధంగా నిష్పక్షికచర్య నడపాలె. ఈ మూవరు కెండెంటు గారు నూతనదినంగితవారు. వెంట వెంటనే అక్కడికి రాలనుపెక్కుదర్యలుమ్మకొంటున్నారు. కొత్త గాబట్టి ఏసంఘానికి మీరియందు నురకి నాక్కు ముండడానికి వీల్లేదు.

కావున పై పలపోలీసు అధికారులు, ఇరుసంఘాలు, నాయకులు, గమనించి ధీయవిహ్వలులైన నెల్లూరుపౌరులను, వారి ఆస్తిహాస్తులను రక్షింపవలె నమ్ముచున్నాము.

ధరలు.

బంగారం	తులం 1 కి	రు	36-8-0
వెండిగొలుసులు వాసికి		రు	83-0-0
కొత్త		రు 78 లేక	77-0-0
కిరాణ్యం			కే 8, లెక్క ద్ది

నెల్లూరు ముచ్చట్లు

—విమర్శకుడు.

నాయుళ్ల మీనం

విక్రాంతిధనవ స్థావనవరకు యీ నాయుళ్లను నెల్లూరియుగదు. అదెమొదలు పలురకాలను తెల్లవారు దినుసుతిఅయి అక్రమించుకున్నట్టు యీ నాయుళ్లందరు నెల్లూరుమీదపడ్డారు. ఏ ఒకరిద్దరో వ్యాపారాలుచేసుకొని చాలామంది జాలుగా యింత మంచిపేరు సంపాయించుకొని ఉన్నారు.

చాలామంది ఇతరవృత్తుల్లో కాలూ, చేయీ, ముక్కూ, చొప్ప ఉంటున్నారు. ఇందులో ఒక పెద్దమనిషిగారు రామనాయుర్ అనేవారు కోమల విలాస్ ప్రక్కన కిల్లీబంకు పెట్టుకొని మహా విభ్రాంతిగా సాగించాడు. సంతపేట బస్‌స్టాండు ప్రక్కన మరొబంకు పెట్టాడు. అన్ని మాపుల్లో అప్పుపట్టాడు. ఒకనాటిరాత్రి బంగ రెత్తాడు. విచారించకలోతే కొన్నివేలు లూటీచేశాడని తెలుస్తుంది. వీరువచ్చి కొన్నిగంటలైనా కాలేదు, పూరూ, పేరూ, పెత్తికేసట్లు ఏమీలేని వరాయివారికి యింతింత అప్పులు యేలా యిచ్చారో తెలియదు.

ఇకనైనా "అధికాకోలకోనప్పు" అన్నట్లు అధికారికలకపోయి ఈ కొత్త పనుక్కు అప్పటిచ్చి చూపవోతుందురని హెచ్చరిక.

⁂

కావలి డిప్టికి లెక్టరుగా మాధవరావునాయుడుగారు వచ్చారు.

⁂

మునసబ్ కోర్టుకు జూన్ 2 తేదివరకు, జిల్లా కోర్టు జూన్ 32 తేదివరకు తెరుస్తారట.

⁂

డి. సుబ్బయ్యగారున్న అమంచర్ల గంగాఖంగారు, 14 కోజులు పెరోల్ మీదవచ్చి వున్నారు. తిరుగా స్వస్థానం చేరుకుంటారు.

⁂

అల్లూరు యోనాదుల టార్చర్ కేసు ఇక్కింగ్ డిప్టికలెక్టరు మొహదీన్ ఖాన్ గారు మకెన్వర్ని విచారించవనందా యుద్దరు గ్రామమువసలుల మాత్రమే విచారించి తన ఉద్యోగకాలం పరిసమాప్తి చేసుకొనిపోయిరి.

⁂

24 తేది ఉ॥ 7 గం॥నుండి పాతవిద్యార్థి సంఘవార్షి కోత్సవం దామోదర కృష్ణదాసుమంతుల వారి అధ్యక్షతన నెల్లూరు కాలేజిభవనంలో జరుగుతుంది రామంగారండి, అని వేదూరు వెంకటప్పయ్యగారు, డి. వి. రత్నంగారు ఆహ్వానిస్తున్నారు.

⁂

యున్వర్సు రిపోర్టులు మే నెలాఖరు వరకు మారుతిని అన్నారు. నెల్లూరు పోస్టాఫీసువారు తిరుగుకోటేసిన, సి. ఆర్. బాలాజీరావుగారు వృద్ధు అడ్వకేట్, ఎ. అక్కరాజగారు యీ విషయమై జిల్లాకలెక్టరుగారికి కంప్లయింటు చేశారు. తే 21-5-42 దిన.

గవర్న మెంటు, పోస్టాఫీసులే యీనాటంతే పబ్లిక్కు ఎంత ఇబ్బందో చూడండి!

అఖరువార్తలు:

రష్యావిషయం:- ఖార్కోవ్ దగ్గర ప్రచండ యుద్ధం సాగుతోంది. జర్మన్ సైన్యాల్ని జెనికి వేలు గజాలు ఎంబెలించారని తేటతెల్లైనా.

★

1 లక్ష సైన్యం. ఇండో చైనానుంచి బర్మా వైపు ఒకటిమైన సైన్యాల్ని నమూనాల్లని ప్రయాణ మెక్కిస్తున్నట్లు తెలిసినా.

పల్లెటూళ్లు

మెట్టుకేసు

పి. గోపాలరెడ్డిగారిమీద కరిణం శివ రైతు లోనికి పోయినాడని పెట్టిన కేసు కొట్టివేశారు.

—ఓ. వి.

సూలూరుపేట సభ

విజ్ఞానోదయమండలి యాజమాన్యాన బహిరంగసభ జరుపబడెను. శ్రీమతి కొల్లా కనకవల్లి తాయారమ్మగారు సాంఘిక దురాచారములను గూర్చి ఉపన్యసించిరి. ఆమె పుత్రిక కలకమ్మ ప్రార్థనాగీతము పాడిరి. సుమారు 500 మంది సభ నలంకరించిరి. శ్రీ కనుపర్తి సుబ్రహ్మణ్యంగారు సభాధ్యక్షత వహించిరి.

—శ్రీనివాసయ్య.

జయంపు

గత 29 తేదీ యం. చెంచయ్యశెట్టి అధ్యక్షత క్రింద సభ జరిగింది. వీరం రామనాథంగారు ప్రస్తుత పరిస్థితులగూర్చి, రిపోర్టు విషయాలగూర్చి, విపులంగా ఉపన్యసించిరి.

—ఓ. వి.

వెంకటగిరి

గతనెల 18 నుండి 25 వరకు విద్యార్థి జాతీయ వారసభలు విద్యార్థులు, యువజనులు, కార్మికులు చేరులుగలిపి విజయవంతంగా జరిపిరి.

పి. రాగుకృష్ణయ్యగారు ఉపన్యాసాలు చదవటం, మోహనదాస్, రామదాసు, రంగనాథాలు, గీతాలుపాడటం, జనార్దనుడుని నాదాలుచేయటం, ఏమి శోభను కల్పించినా కల్పించినవి ఆనాలంలో.

—రామనాథం.

గ్రంధాలయ ప్రదర్శనం

28-వ ఆంధ్రదేశ గ్రంధాలయ మహాసభ మే 27-28 తేదులలో తెనాలితాలూకా పెదపాలెములో (చిలువూరు రైలుస్టేషనుకు 3 మైళ్ళలో) జరుగును. గ్రంధాలయప్రదర్శనము జరుగునుగాన నవీన గ్రంధములు, ప్రస్తుతమములలో నున్న పత్రికలు ప్రదర్శనార్థం పంపవలెను.

—పాతూరు నాగభూషణం,
పెదపాలెం (వయా) దుగ్గిరాల.

రేపేంద్రపాడు

మే 28 వ సాయంత్రం సత్యభారతి వార్షికోత్సవం మా జిల్లాబోర్డు ప్రెసిడెంటు చంద్రమౌళిగారి అధ్యక్షతక్రింద జరుగనున్నది విజయంచేయండి.

—ఓ. వి.

గుండాలప్పపాలెం

ఈవూరికి చెరువొద్దు గొంచిపాలింతరేదు. 2 సంవత్సరాలనుండి ఈనాటికి దొంగగూడా పెద్దగొట్టి గడ్డలుపోసి పెట్టినారు. దానిమీద పడిచెందుకేరేదు. రాకపోకలకు పనికేరాదు. ఇక రెండు చినుకులుపడితే వారి తెరెలోకం అయిపోతుంది పెద్దిరెడ్డిగారు దయదలచి వాకిటిముందునుండి పోనిమ్మంటిరి సరిపోదు. లేదంటే యీ జిల్లాబోర్డువారు తేకపనికి మేము యేంగతి పట్టారో!

—పౌరుడు.

రైతు వార్తలు

కర్నూలుజిల్లా రై॥ సం॥ అధ్యక్షుడు డా॥ నరసింహంగారి అధ్యక్షత క్రింద కంద్యాల తా॥ ఉదమాలపురంలో రైతుమహాసభ జరిగింది. దానిలో రైతునాయకులను వెంటనే విడుదలచేయాలనీ, రైతులు అవసరపరాయాల పండించే భూములపై శిస్తులుతగ్గించి, పంటను ధరలు కలిగించాలనీ, సాగుకు లాయకులయిన భూములను కూలీలకు సమిష్టి వ్యవసాయానికి యివ్వాలనిందనీ, చిత్తూరు రైతుసంఘాధ్యక్షుడైన పాకాల వాస్తవ్యుడు నిడమానూరు వెంకట్రామానాయుడుగారిని వెంటనే విడుదలచెయ్యాలని తీర్మానాలు గావించిరి.

★

కాళహస్తి యిలాకా పెదకనపర్తిలో గత 9 తేది తిరుపతు రామాంజం శెట్టిగారి అధ్యక్షతన జరిగిన సభలో చిత్తూరు రై॥ సం॥ అధ్యక్షుడు పాకాల వాస్తవ్యుడు వెంకట్రామానాయుడుగారిని, డిటెన్యూలను, ఇతర రాజకీయ ఖైదీలను, వెంటనే విడుదల చేయవలసిందని తీర్మానించిరని పి. సుబ్బరామదాసుగారు వ్రాయుచున్నారు.

★

చిత్తూరుజిల్లా వసమూల్లగ్రామంలో పాకాల నిడమానూరు వెంకట్రామానాయుడుగారి అధ్యక్షత క్రింద 28-4-42 తేదిన మహాజనసభ జరిగింది. అందులో శ్రీ పి. తిమ్మారెడ్డి బి. ఎ. గారు, ఆర్. నారసింహారెడ్డి యం. ఎ. యల్. యల్. బి గారు, పి. సుబ్బరామదాసుగారలు జమీందారీ ఘోరాలు మున్నగు విషయాలగూర్చి ఉపన్యసించిరి.

ఈ గ్రామంలో రైతుసంఘస్థాపన, మున్నగు కార్యాలు జరిపి జిల్లా రైతుసంఘమునకు పనిచేయుటకు పూనుకొన్న డి. నాగయ్యగారికి మా వందనాలు అని ఒక రైతు వ్రాయుచున్నాడు.

★

కందుకూరు గ్రామ రైతుసంఘ ఎన్నికలు 15 తేది జరిగినవి. గద్దం కోటెయ్యచౌదరిగారు అధ్యక్షులుగను, ఆ బసవయ్యచౌదరిగా రుపాధ్యక్షులుగను, డివి కుమారస్వామిచౌదరిగారు ప్రధాన కార్యదర్శిగను, డివి చిన్నయల్లమందయ్యచౌదరి, చేకూరు వీరాస్వామిచౌదరిగార్లను సంయుక్త కార్యదర్శులుగను, మండలపు నరసింహాంచౌదరిగార్ని కోశాధికారిగను ఎన్నుకొనిరి.

ఇంతమంది చౌదరిభాయీలు ఏకదం దొరకడం మహాభాగ్యంగదా.

—గిరి.

నెల్లూరు యుద్ధ కమిటీ

—※—

పైకమిటీవారి మార్చినెల బుల్లిటిన్ నుండి

యుద్ధవసూళ్లు.

1	సూళ్ళూరు	డివిజన్	4005-9-0
2	నెల్లూరు	,,	2739-1-0
3	కావలి	,,	6103-15-6
4	కందుకూరు	,,	826-0-0
5	చిల్లర వసూళ్లు		387-11-2
		మొత్తం	14042-4-8

★

నైజా గత సంవత్సరంలో ప్రత్యేకముద్రణ వాటిక వసూలు రు 2058-6-8

కావలి (చింతామణి) నాటక నికరజను రు 5748-6-6

—

ముఖ్యవార్తలు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్

కార్యవర్గ సమావేశము 25 తేది బెజవాడలో జరుగునుందట.

వైస్‌రాయి సంచారం

రాజప్రతినిధిగారు విమానంలో హైదరాబాదు, మద్రాసు, విశాఖపట్నము, కలకత్తాలనుచూచి 18 తేది డిల్లీచేరారట. వీరి ప్రయాణం 3 వేల మైళ్లు 4½ దినం పట్టిందట.

దినపత్రికల ధర

జూన్ 1 తేదినుండి పేజీ 1-కి 0-0-3 చొప్పున అమ్మవలసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. (పేజీఅంటే ఆంధ్రపత్రిక, హిందూపత్రికలాంటి సైజు పేజీలు)

గోపాలకృష్ణయ్య నిర్బంధం

వాసిలాల గోపాలకృష్ణయ్యగారు గుంటూరు సబ్ జైలుపోరాదని ఉత్తర్వు జారీచేసిరి.

తెనుగు పత్రికాధిపతికి శిక్ష

లక్నోలో ప్రకటింపబడు నేషనల్ హెరాల్డు పత్రికలో లక్నో జైలునుగూర్చి వ్రాసినవ్యాసానికై సంపాదకుడు కోటంరాజు రామారావుగారి (ఆంధ్రుడు) మీద లక్నో కోర్టులో జైలు మాసరెంటు మాసమ్మపు దావాతేగా జడ్జిగారు సంపాదకునికి 6 మాసాలు విధిస్తారు, రు 750 లు జుల్మానా విధించిరి. జుల్మానా గీర్యాదికిమ్మనట్లు తీర్పుచెప్పిరి.

తిరుపతి సాంబయ్యకు దెబ్బలు

తిరుపతి దేవస్థాన కమీషనరు చాగంటి సాంబయ్యగారు మిద్దెమీద పండుకొనియుండగా 10 తేది రాత్రి దుండగీండ్రెవరో తలమీద బలముగ దెబ్బగొట్టి వెళ్ళిరట. ఆసుపత్రిచేర్చిరి. ప్రమాదం తప్పింది. ఈసందర్భంలో దేవస్థానఆఫీసు గుమాస్తా గంగయ్యను అరెస్టుచేసిరి.

సాంబయ్యగారి ఉద్యోగకాలం జూన్ 8 తేదితో అంత్యమగుననియు, మృగశిర ప్రవేశంతో గూడా రిజిస్ట్రారు జనరల్ గావుండి పెన్‌షన్ పుచ్చుకొన్న దిగా బండి శ్రీహరినాయుడుగారు వస్తురనియు ప్రబలవదంతిగా నున్నది.

—

అవీ - ఇవీ

గూడూరు విషప్రయోగం.

కాళహస్తి పాలంపల్లి రామయ్య గుమాస్తా, గూడూరులో మిషన్ పత్రికా ఏజెంటుగా వుంటున్న అనంతరామశర్మ అనే యువకుడు అకస్మాత్తుగా 24-4-42 తేదిన చనిపోయినాడు.

ఇతనితండ్రికి 27-4-42 తేదిన గూడూరునుండి ఎవరో ఉత్తరం వ్రాశారు. శర్మ కలరాతో చావలేదని, ఇంట్లో విషప్రయోగంతో చచ్చాడని, ఆవుత్తరంలో వుందట.

అంతట పాలంపల్లి రామయ్యగారు 29-4-42 తేదిన గూడూరు పోలీసుకు ఫిర్యాదుచేశారు. ఎలక్షను రెక్టరుకూడా యిట్లే ఆకాశరామన్న అర్జీపోయిందట. పోలీసు విచారణ జరుగుచున్నది.

ఈవిషప్రయోగం శర్మగారిభార్య, చిత్తూరులో సహ తండ్రిగారైన యం. ఎ. రామస్వామిగారున్నారు.

గుంటూరు డిస్ట్రిక్ట్ కలెక్టరు భాగవతుల ఆనందయ్యగారి మీరుశర్మగారు చావకముందు, చచ్చినతర్వాత రెండు మనియార్డర్లు పంపినాడని,(ఎవరికి పంపాడో ఎక్కడకో తెలియదు) తెలుస్తుంది. శర్మయింట్లో సరదు డిస్ట్రిక్ట్ కలెక్టరువ్రాసిన ఉత్తరం కూడా ఒకటి దొరికిందని అంటున్నారు. అందులో ఏముందో?

ఇవీ యిప్పటివరకు తెలిసిన విషయాలు. ఇంకేమైనా తెలిస్తే వచ్చేవారం తెలుపుతాము.

—మా విలేఖరి.

గుసగుసలు.

వెనక పూడేవిటవ్వన్మిగారి లక్షఆస్తికి జస్టిసుపార్టి ముత్తుకూరుసబ్‌రిజిస్ట్రారుగా రావటం వారికి వుండి తిరుగా ఎందుకు ముత్తుకూరుకు రావాలనగా వచ్చారాని ముత్తుకూరుపేటలో ప్రజలంతా అనుకుంటున్నారు.

దాచిపెడితే దోచుకున్నారని కేసు.

సూళ్ళూరుపేట వేణుగోపాలస్వామి దేవాలయార్చకుడు 32 సవర్న కాసుల పేరును బ్రహ్మాయింటి వారి శారవాలకు యిచ్చినట్లున్నా, తర్వాత అడుగగా కలాటగావుంది మాకు యిచ్చిపెట్టలేరు మా యింట్లోవుంది దాచిపెడతామని చెప్పినట్లున్నా తర్వాత అడుగగా ఏదేవో సాకులు చెప్పి కాలహరణం చేస్తున్నట్లున్నా, అనుమానపడి మధ్యవర్తుల ద్వారా అడిగించగా 4 రోజులలో యిస్తామని చెప్పి, తర్వాత అర్చకుడు తమకు ఖాళీ వుండగా అడిగితే ఈ అభాండం తమనెత్తిన వేసినట్లు.

ఇది కేసు. అర్చకుడు టి. ఓ. కృష్ణమాచారిగారు, కె. నారాయణఅయ్యర్, వాసిశేషమ్మ స్వర్ణాంబగార్లమీద మేనెల 1 తేదిన నెల్లూరు డిప్యూటీ కోర్టులో సీటింగ్ క్రింద దావా వేశారు. విచారణలోవుంది.

—

"నా జన్మభూమి"

సీ॥ తెనుగుకవితలో చిక్క-దీర్చి శ్రీనాథుండు పేర్మినెచ్చట పంచిపెట్టినాడొ?
తెనుగువిజ్ఞానంబు దెచ్చి వేమనయుండు ఇంటింటవ్యాపింపజేసినాడొ?
తెనుగుపౌరుషప్రభ దీపింపరాయడే నాటవిజయధ్వజమునాటినాడొ?
తెనుగునెత్తుటి సంద్రమున బాలరాజెందు పున్నమచంద్రుపై పొలసినాడొ?
తెనుగుదేశాభిమానంబు తీవరింప
ఆంధ్రనాయకురాలు రుద్రమ్మదేవి
వైరిబలముల నెట మచ్చువాసినదియొ
అట్టి నాజన్మభూమి ఈ యాంధ్రభూమి.

—సన్నపురెడ్డి కోదండరామిరెడ్డి.
(విద్యార్థి - కావూరు)

రైతులు

ఆహార పదార్థాలను ఎక్కువగా పండించాలంటే?

రైతులకు ప్రభుత్వము వసతులు కల్పించాలి

—

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి చేగిరెడ్డి బాలిరెడ్డిగారీక్రింది ప్రకటన చేశారు.

ప్రభుత్వమూ, ఉద్యోగస్థులూ, తిండిపదార్థాలు ఎక్కువగా పండించాలని విజ్ఞప్తులు విరివిగా చేస్తున్నారు. కాని ఆ పనికి రైతులనుపురికొల్పి, ప్రోత్సాహపరిచేకార్యాలు చేయడంలేదు. ఉపన్యాసాలద్వారా, ప్రకటనలవల్లనూ రైతులను ప్రోత్సహించుటకు వలనుపడదు. భూమిని విరివిగా సాగుచేయుటకు రైతు భయపడుతాడు. వీటికిగల ఆటంకాలను తొలగించి రైతులకు అవసరమైన వసతులను కల్పించినట్లయితే, రైతులు యీ ఉద్యమాన్ని తప్పకుండా నెరవేర్చగలరు.

విస్తారంగానే నీటితీర్వాను సగానికిసగము తగ్గించాలి. పాడుబడిన చెరువులను, కుంటలను కాలువలను రిపేరు చేయించాలి. జమీందారీలలో, యినాందారీ గ్రామాలలో జలధారాలకు కొన్నియేండ్లగా మరమత్తులు లేనందున, కొన్నిప్రదేశాల్లో పూర్తిగా పాడుబడి నీరునిలువక, అవసరమైనపుడు పైరుకు నీరుకరవై మాగాణిపైర్లకు బదులు మెట్టపంటలు వేస్తున్నారు. కొన్నిప్రాంతాలలో నీటితీర్వాను భరించలేక మెట్టపైర్లను పెట్టుచున్నారు. దీనికి తిప్పాయపాలెం ప్రాజెక్టు రైతులు మంచి ఉదాహరణ. నజరానా యొద్ధానంతరం వరకూ వాయిదావేయుటలో మంచిపనిచేశారు. కేంద్ర ప్రభుత్వం కొంతధనం వ్యయపరచ దలచినట్లుంది. దానిని జలాధారాలకు ఖర్చుపెట్టిన సద్వినియోగంచేసిన వారౌతారు. జమీందారీలలో జరుగు అన్యాయాలనూ, అక్రమాలను అరికట్టి ప్రజల విశ్వాసానికి పాత్రులు కావాలి. రిజర్వుఅడవులలో, సాగుకు లాయఖుఅయి, లక్షల ఎకరాలు బంజరుగాపడియున్నవి. భూమిలేని బీద రైతులకు వ్యవసాయఖర్చులకు కొద్దిగా పెట్టుబడిపెట్టి, శిస్తులేకుండా సాగుకిస్తే, అంగుళం వృధాపోకుండా సాగుచేస్తారు. కావలసినంత రకరకాల ఆహారపదార్థాలు ఉత్పత్తిఅయ్యేందుకు అవకాశముంది. 'కుమిరీ' వ్యవసాయమంటున్నారు. కొందరు ఇది ఆటంకాలో నిప్పులుగాలుండి భూమిలో వేసినచెట్టు పెరగేంతవరకు సాగుచేసికొనుటకు మాత్రమే అధికారమంటుంది. ఇందులో రైతుకు శ్రమకు తగినంతఫలము లేకపోగా, పైగా శాశ్వత ఉపయోగములేనందున రైతును ఆకర్షించుట బహుదుర్లభము. శివాయిజమా పెనాల్టీలను కొట్టివేయాలి. కోర్టుడిక్రీలను, రైతుల భూముల వేలాలను తాత్కాలికంగా ఆపివుంచాలి. రైతులకు అప్పుసౌకర్యము కలిగించాలి. రైతులు పండించే సమస్తవస్తువుల ధరలు వీలున్నంతవరకు పెంచనివ్వాలి. కంట్రోలు పెట్టరాదు.

రైతులకు నాణ్యమైన విత్తనాలను ఉచితంగా సప్లయిచేయాలి. గ్రామాలలో శాస్త్రీయ వ్యవసాయపద్ధతులు తెలియక తను కోరి ముట్టులేక, ప్రాచీనపద్ధతులపై వ్యవసాయం సాగిస్తున్నారు. పైరులకు జాడ్యము సంభవిస్తే నివారణోపాయాలు తెలియవు. ప్రస్తుతమున్న వ్యవసాయశాఖ, రైతుకు ఉపకరించడములేదు. దానివలన రైతులు దేలాటిలాభము, సహాయము పొందలేకున్నారు. వీరు పైరులకు సంభవించు జాడ్యములను తెలిసికొని పోగొట్టుటకు వారిచేతకాదు. వ్యవసాయశాఖను అభివృద్ధిచేసి, శాస్త్రజ్ఞులను నియమించి, గ్రామాలలో ముమ్మరంగా ప్రచారము సాగించేటట్లు చూడాలి.

ఎరువులులేక కొంతబాధ. శాస్త్రీయపు ఎరువులను చౌకరేట్లకు అందేసౌకర్యం కలుగజేయాలి. అడవులనుండి పచ్చపైరులకు అవసరమైన పచ్చిఆకు ఎరువు ఉచితంగా తెచ్చుకోనివ్వాలి. పర్మిటు ఫీజులను రద్దుచేయాలి. సాధ్యమైనంతవరకూ సమిష్టి సహకారవ్యవసాయమును కలుగులాభములను గూర్చి రైతులలో ప్రచారము విరివిగా సాగించాలి. భూమిని చిన్నచిన్న ఖండములు చేయు పద్ధతి అనర్థదాయకమని రైతుకు తెలియజెప్పాలి. పశువులవల్లనూ, పరిరక్షణలేమీ కోత పడకుండా భూమిని కాపాడుకోవాలి. దీనివలన ప్రతిసంవత్సరమూ పైరుకు కావలసిన ఆహారముకంటే 24 రెట్లు ఎక్కువనష్టము కష్టమౌతుంది. ఆగార్థరంగా గారిచివరకు సూచించినట్లు ఒక జాతీయ ఉద్యమాన్ని లేవదీసి రాతి కట్టడములు, కట్టలు కట్టి కోతపడి భూమి నష్టముకాకుండా చూడాలి. గ్రామాలను స్వయంపోషకంగా, స్వయం సమృద్ధికరంగా చేయాలంటే 'క్రాప్‌ప్లానింగ్' అవసరం. దీని ప్రాముఖ్యత విస్తారంగా ప్రజల్లో ప్రచారం కావాలి. ఇందుకు ప్రభుత్వం పూనుకుంటేనేగాని యీ ఉద్యమం ఫలించదు

—

రైతునాయకుల నిర్బంధాలు

శ్రీమతి భారతీదేవిరంగాగారి నిరసన.

—

నిడుబ్రోలు, మే 11.

అఖిలభారత రైతుసంఘ ప్రధానకార్యదర్శిని శ్రీమతి భారతీదేవిగారీ క్రిందిప్రకటన పత్రికలకు పంపుచున్నారు.

మద్రాసు ప్రభుత్వమునకొక రాజకీయ ధోరణియే యున్నట్లుగను. ఒకవంక 'జాతీయ యుద్ధ ఫ్రంటు'నకు అందరినీ సహకారంకోరుతూ, మరోకప్రక్క ఫాసిస్టు వ్యతిరేక ప్రచారం చేస్తూ, ప్రచారకులను సంఘాల నిర్మాణము చేస్తున్న రైతు నాయకులను నిర్బంధించుచుండుట విచిత్రగదా! క్రిందటి ఆరునెలలలో అనేక రైతునాయకులు నిర్బంధింపబడ్డారు. కర్నూలుజిల్లాలో సుప్రసిద్ధ రైతునాయకుడు శ్రీ కందుల ఓబులరెడ్డి, తిమ్మయ్యగారలు, కరువునివారణ చేస్తూవుండగా అరెస్టుచేయబడిరి. విశాఖపట్టణం జిల్లాలోని కాంగ్రెసు రక్షణమూర్తి నడుపుచూ, మందసారైతుల పనిమున్న నిర్బంధం తూర్పు పద్మనాభం ఆచారిగారలు నిర్బంధింపబడిరి. యిటీవల చిత్తూరుజిల్లా శెట్టినాడు రాజా జమీందారీ రైతుల రక్షణకై కృషిచేస్తున్న శ్రీ గోవిందప్పనాయుడు, జిల్లా రైతుసంఘాధ్యక్షులు పాకాల వెంకట్రామానాయుడుగారలు నిర్బంధించిరి. రైతుల రక్షణకై శాంతియుతముగా కృషిచేయుటే తప్పాయె జమీందారీ రైతులకు ప్రభుత్వము స్వయంగా జోక్యము కలిగించుకొని రక్షించాలని కనుపునివారణ పనులు చేయించాలని, కరవుబాధితులకై కర్నూలు, విశాఖరైతులకు రేషనులు యిప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఉపన్యాసాలిచ్చి, తీర్మానాలుచేసి, ఉద్యోగులకద్దకు రక్షణయాత్రలు చేయుటకేప్పా? అటులైనచో ఇక రైతుఉద్యమమేమి జరిపేవాలన్నమాట. ఇప్పటికైనా ప్రభుత్వము యీ నిర్బంధవిధానమును సవరించి కొత్తగకల్గి అఖిలాంధ్ర రైతాంగముయొక్క ప్రేమకూ, కృతజ్ఞతకూ, పాత్రులైన ఈ అర్హులు రైతునాయకులను విడుదలచేయుట ధర్మము. ఎన్నాళ్ళనుండియో విచారణలేకుండా నిర్బంధితులైన డిటెన్యూలను వదిలిపోగా, క్రొత్తగా ఇటు రైతుసేవకులనూ, నాయకులనూ, నిర్బంధించుచుండుట "జాతీయ యుద్ధఫ్రంటు"నకే బలహీనమని ప్రభుత్వము గుర్తించును గాక! రైతుజనాలసేవిస్తూ, రక్షణకై కృషిచేస్తూ, ఈ నిర్బంధాలకు గురియైన రైతునాయకుల కందరికీ అఖిలభారత రైతాంగము జోహారులర్పించుచున్నది.

—

జపాను ఫాసిస్టు వ్యతిరేక వారం జరపండి

—

జపాను ఫాసిస్టులు ఆంధ్రదేశంలో బాంబులు వేశారు. భారతదేశాన్ని ఆక్రమించుకొనుటకు సైన్యాన్ని దించవచ్చు.

క్రిప్సు రాయబారానంతరం బ్రిటిష్‌పై వ్యతిరేకభావాలు హెచ్చడంవల్ల అవి జపాన్ సేనకు సాధనంగాకూడా మారుచున్నవి. జపాన్ పశుపాశాన్ని ఎదుర్కొనకపోతే భారతదేశ స్వాతంత్ర్యసమరానికే ప్రమాదంవస్తుంది. కావున ఎవరూ ఈ నిర్లక్ష్యభావాన్ని వదలకూడదు.

జపాన్ భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వదు. ఫార్మోసా, కొరియా, మంచూరియాలను ఆక్రమించుకొని బానిసదేశాలచేశాయి. చైనానుకూడ ఆక్రమించుకొనుటకు యుద్ధంచేస్తూవుంది. కావున భారతదేశం విషయంలో మరోవిధంగా జరుగదు.

జాతీయస్వాతంత్ర్యం ఒకరిచ్చేదికాదు. ప్రజల ఐక్యత, స్వాతంత్ర్యకాంక్షతో, నిర్భయతో దాడులను ఎదుర్కొని పోరాడాలనే దృఢసంకల్పము వీటిదనే స్వాతంత్ర్యసంపాదన ఆధారపడివుంటుంది.

కావున మే 15 నుండి ఒక వారంరోజులు అన్నిసంఘాలుకలిసి జపాన్ ఫాసిస్టువ్యతిరేక ప్రదర్శనాలు మున్నగునవి జరుపవలెనని ఆశిస్తున్నాము.

చలసాని వాసుదేవరావు,
యస్. వి. కృష్ణప్రసాద్.
కృష్ణజిల్లా.

TRADE MARK PROP.- P. P. REGISTERED REDDY.

గాంధి రైస్ స్టోర్సు,
ఆత్రేయపురం అగ్రహారం నెల్లూరు

శ్రేష్ఠమైన గాంధి మార్కు బియ్యము మా వద్ద దొరుకును. ఒకసారి పరీక్షించుడు.



ఒకసారి "వెల్‌కమ్"బీడీ త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు.

లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్షనిదర్శనం

అయిదు ప్రశ్నలువ్రాసి కవరులోయుంచి పైన పేర్లువేసి పంపిన దేవి మహిమచే ఫలితములు వ్రాసి మాకీర్లకవరు సహా పంపుటకు రు 1-8-0

శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,
కేంద్ర, అగ్రహారం, గుంటూరు.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీక్రింది మందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ

సమస్త రోగ నివారణవ్యాధులకు 80 మా. 4-0-0

స్త్రీసుధ

స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు ,, 3-0-0

ఆనందసుధ

బలహీనత, సమస్త వ్యాధులకు 8 డో॥ 2-8-0

ప్రదరామృతము

స్త్రీల శ్వేతరక్తప్రదరములకు 60 మా॥ 4-0-0

ప్రమేహ సుధ

సమస్త శుక్లనష్టములకు 60 మా॥ 4-0-0

రక్తసుధ

చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

దివ్యసుధ

గర్భిణీస్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

సర్వసుధ

ముష్టిమైథునము, నరములబలహీనతకు ,, 10-0-0

ఇంకను శాస్త్రీయములగు సమస్తాయుర్వేదౌషధములును, అత్యుపయోగకరములగు వైద్యగ్రంథములును దొరకగలవు. కేట్లాగు ఉచితం.



డాక్టర్ సి. ఎ. కె. చార్య



పల్లు స్పెషలిష్టు
బృందావనం,
నెల్లూరు.

ఆంధ్రదేశమువందు వాడిని పరీక్షించి, సాధ్యాసాధ్యములు నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్ టేషన్ ఫీజు రు. 1-0-0
టవున్లో ఇంటికి వచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!
ఎంత తీవ్రంగా ఉండినా సరే!
కాళ్ళుచేతులు క్షీణించిపోయినా సరే!

ఈమందు వాడిన అమోఘంగా పనిచేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈశ్వరి వ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 5—0—0

డాక్టరు. బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

— ఒంగోలులో —

ఆంధ్రరాష్ట్ర రై॥ సం॥ సమావేశం

అధ్యక్షులుగా గోగినేని లక్ష్మీనారాయణగారిని,
ప్రధానకార్యదర్శిగా చేగిరెడ్డి బాలిరెడ్డిగారిని ఎన్నుకొనిరి.

శ్రీ పెసరట్టులకు అదే ప్రారంభనగరమై, వెలసెను కరము, ఒంగోలుపురము
ఆంధ్రకేసరి కుగ్గుశాలతో త్యాగంబు, గఱపిన శిరము, ఒంగోలుపురము
అలజాతిని ప్రపంచాధిక్యమున మించి, మెరిసిన సరము, ఒంగోలుపురము
ఆంధ్రదేశమునందు ఆపదేమనలకు, ప్రఖ్యాతిధరము, ఒంగోలుపురము
వరిగలను, జొన్నలను, సజ్జ, వడ్లు, కొర్ర,
పెసర, కందులు, అలసంద, పిల్లిపెసర,
మొదలుగాగల గాయధాన్యములెగాక,
దోసకాయలు, గోంగూర, దొడ్డదైన
యర్రగారంపు పచ్చడి, బఱ్ఱపెరుగు,
వెన్నగాచిన నెయ్యియు, మున్నుగాగ
భోజనపదార్థములనిచ్చు పుణ్యధరము
వసుధ ప్రాభవ కరము, ఒంగోలుపురము.

ఈ ఒంగోలు పురవరంబున ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ పాత కార్యవర్గ సమావేశమున్నూ, కొత్త జనరల్ బాడి సమావేశమున్నూ, మే 15 తేది పొత్తూరు అయ్యన్నశ్రేష్ఠిగారి సత్రంలో జరిగింది.

కృత్తిక కార్తెలో మండు టెండలు మహా దుస్సహంగావుండే ఈ దారుణదినాల్లో సమావేశం, అటు విశాఖనుండీ, ఇటు చిత్తూరువరకు 70 మంది ప్రతినిధులు రావడంఅంటే అది ఆశ్చర్యకర విషయమే. దీన్నిబట్టే నేడు రైతుసంఘ ప్రాబల్యం యెంతవరకుండేది అర్థమౌతుంది.

ఆ ప్రతినిధులు, ఆ మతాలు, ఆ గుసగుసలు, ఆ తీర్మాన ప్రవేశ సమాలోచనలు, చూస్తుంటే ఆంధ్రదేశ యువకవర్గంలో ప్రస్ఫుటించిన రాజకీయ చైతన్యం అర్థమౌతుంది. రాష్ట్రకాంగ్రెసు సంఘమంత ప్రాధాన్యత ఈసంఘం నేడు పొందడంలో రంగాగారి కృషిని ప్రస్తుతించాలి.

పాత కార్యవర్గ సమావేశం ముందుగానే జరిగింది. కొత్త జనరల్ బాడి మీటింగు పి. తిమ్మారెడ్డిగారి అధ్యక్షతక్రింద సా॥ 4 గం॥కు సమావేశమై ముందు కొత్త కార్యవర్గ ఎన్నికలు జరిగినవి.

ఏకగ్రీవంగా గోగినేని లక్ష్మీనారాయణ దాం. ఎ. యమ్. యల్. బి. గారిని (రంగాగారి తమ్ములు) అధ్యక్షులుగను, చేగిరెడ్డి బాలిరెడ్డిగారిని ప్రధాన కార్యదర్శులుగను ఎన్నుకొనిరి. పాత అధ్యక్షులు తిమ్మారెడ్డిగారు చార్జిని కొత్త ప్రెసిడెంటుకు అప్పగించి తన కృతజ్ఞతను తెలిపిరి. రంగాగారులేచి తిమ్మారెడ్డిగారి కృషిని ప్రస్తుతించి, లక్ష్మీనారాయణగారి సేవను ప్రశంసించి ఇరువురను ఆశీర్వదించిరి తర్వాత —

నెల్లూరు వెంకట్రామానాయుడు, (నెల్లూరు) కిల్లి అప్పలనాయుడు (విశాఖజిల్లా) గార్లను ఉపాధ్యక్షులుగను, మర్రెడ్డి సుబ్బారెడ్డి (గుంటూరు), తిరకయ్య (కడప) గార్లను సంయుక్త కార్యదర్శులుగను ఎన్నుకొనిరి.

కార్యవర్గసభ్యులు.

1. రహీమాన్ ఖాన్ (ఉత్తరవిశాఖ) 2. యన్. నరసింహమూర్తి (దక్షిణవిశాఖ) 3. పిల్లంక పూర్ణచంద్రయ్య (కృష్ణ) 4 జి. రామిరెడ్డి (కర్నూలు) 5. రావిపాటి మహానందిచౌదరి (నెల్లూరు) 6. పి. తిమ్మారెడ్డి (చిత్తూరు) 7. వల్లభనేని వెంకటసుబ్బయ్య (గుంటూరు) 8. పుల్లెల రత్తయ్య (గుంటూరు) 9. యస్. నరసింహం (కర్నూలు) గార్లను కార్యవర్గసభ్యులుగ నెన్నుకొనిరి.

కృష్ణజిల్లా మండి ముక్కామల నాగభూషణంగారిని, కర్నూలు మండి పి. పుల్లారెడ్డిగారిని కార్యవర్గంలోకి తీసుకొమ్మని ఆయాజిల్లాలవారు కోరిరి. అట్లు తీసుకోవడము ఎలెక్షనుకు రాగా ఆ యిరువురు ఉపసంహరించుకొనిరి.

కృష్ణజిల్లావారు తమ ఆక్షేపణలను విస్రవభావంతో హాయమగు అప్పీలుద్యోట్లు చెప్పిరి. మనువూరు పిచ్చిరెడ్డిగారు (నెల్లూరు) కూడా వారి కోర్కె సమంజసమైనదేననిరి. బాలిసుబ్బారావుగారు వారికి సమాధానం చెప్పిరి. ఆ మాటలు కొంచెం కటువుగావున్నట్లు కనబడెను. కొంత కలకలం చెలరేగెను. పర్యవసానం ఎట్లున్నా మాటల్లోనైనా ఎదటివారిమీదకే ప్రమభావంచూపవద్దా? అయితే కొందరి భాషణకే అట్లాకనిపిస్తవి. అది వారి సహజం. అవి కొత్తవారికి కటువుగా వుంటవి. "దాతృత్వం ప్రియవక్తృత్వం ధీరత్వం ఉచితజ్ఞతా అభ్యాసేన నలభ్యంతే చత్వారస్సహజాగుణాః" అన్నాడు. కావున ప్రియభాషణం జన్మతో రావాలెగాని, అభ్యాసంతో రాదు.

అసలు యీ కార్యవర్గ ఎన్నికపద్ధతి కాంగ్రెసులోగూడా యిట్లే జరుగుతున్నది. ఆఫీషియల్ గా అనుకున్న గ్రూపేగాని అన్యులకు తీసుకోరు. పరిపాలనలో, నిత్యకృత్యాల్లో చేటులు వస్తవని ఇతరపార్టీలను చేరనివ్వరు. కాంగ్రెసు మంత్రివర్గాన్ని చూడలేదా? ఇతర పార్టీవారి కొక్కరికైనా మంత్రిత్వం యిచ్చారా? అట్లావుంటే కొయలిషన్ మంత్రివర్గమంటారుగాని కాంగ్రెసు మంత్రివర్గమనరు. ఆ పద్ధతే కాంగ్రెసులో గాని, కిసాన్ సభల్లోగాని, మరోసంఘంలోగాని, ఉంటుంది. అందువల్ల దాన్ని ఆక్షేపించడానికి వీల్లేనివిషయం. ఎలెక్షన్ జెడితే ఓట్లు రానప్పుడు టెక్నికల్ గా ఆక్షేపించేఅవకాశమే లేదు.

రాష్ట్రరైతుసభ నిబంధనావళిలో కొన్ని మార్పులు చేసిరి. అవి మెజారిటీ అంగీకరిస్తేచాలునా, 2/3 వంతు మెజారిటీ ప్యాసుచెయ్యాలనా అనే ప్రశ్నవచ్చింది. 2/3 మెజారిటీ వుండాలనే సవరణ 51_23 ఓట్లతో గిగిపోయెను.

అఖిలభారత కిసాన్ సభకు ఇందులాల్ యాజ్ఞిక్ గారి పేరును సూచించగా వ్యతిరేకపక్షం వారు గూడా ఆమోదనూచికం తెలిపినందున ఏకగ్రీవంగా ఆమోదించబడెను. కార్యవర్గ ఎన్నికలను ముందే ఈకార్యక్రమం జరిగెను. అటిదిం యీ కిసాన్ సభ ప్రతినిధుల ఎన్నికగూడ జరిగెను.

కార్యవర్గ ఎన్నికలైనతర్వాత సభ వాయిదా వేసిరి. తిరుగా రాత్రి 8 గం॥కు సభ ప్రారంభించబడి చాలా తీర్మానాలు చర్చించి ప్యాసుచేసిరి. రాత్రి 1 గం॥కు సభ విరమించబడెను.

— మా ప్రత్యేక విలేఖరి.

సంతానం లేదని దిగులొద్దు

బుతువు లేనందువలన సంతానప్రాప్తి లేకుండుట (1) పంగు లేకుండుట (2) గర్భములో దిద్ద చచ్చుట (3) పుట్టి చచ్చుట (4) ఏ వయసులో నైనట్లు యీ 4 కారణములకు దంపతులు, గ్రహణమాన్య బరిక నవోఖలుత్రి యంత్ర శిక్షావది చికిత్సలు గ్యారంటీగా చేయబడును. వివరాలకు:

మద్యవస్త్రచంద్రిక బాలా జీ దాస్,
బుచ్చిరెడ్డిపాలెం, (నెల్లూరుజిల్లా)

అమృతాంజనంవారి



తామర మందు

సకల విధములైన చర్మ వ్యాధులను
రెండేపూతలతో
నిర్మూలము చేయును

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు, బొంబాయి

కానేటప్పుడు ట్రేడ్ మార్క్


గమనింపుడు

జామాఆయిల్

వివిధరకముల నొప్పులకును. బాధలకును.
అన్నిచోట్ల అమ్మబడును.

అమర్‌చెంద్, శోభాచెంద్ P.T. మదరాసు.

ప్రభాత

ప్రధమ చికిత్సాలయం.

మధుమేహ వ్యాధులు, మూలవ్యాధులు, బూటీలు, చెవ్విర్యాధులు, మేహ్యగ్రంధులు రాజరోగములు, పాడలు, మూలలు, నపుంసకత్వ మొదలగు సర్వవ్యాధులు గ్యారంటీగా కుదుర్చబడును. వ్యాధి సరిగా తెలియజేసిన దవ్వు పంపబడును

కె. మునిసుబ్రహ్మణ్యం,
ట్రంకురోడ్డు - నెల్లూరు.



మునిపుంగవుని మహామహిమ.



రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

"గోల్డన్ పిల్సు" అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సంవత్సరాల చిన్నవానివలెను ఐశ్వర్యమును కలిగించును. దేహారోగ్యము, శక్తి ఏర్పడును. నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరక బలహీనత మున్నగువాటివలన బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవన పటుత్వమునిచ్చును. దీని అద్భుత ప్రభావమును స్వీట్జర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడిచూచిరి. వాడిన ఆకులు కూడ మళ్లీ మామూలురంగుకువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అనయువసౌష్టవము నూటికి నూరు కట్టడికమగును. వెంటనే "గోల్డన్ పిల్సు" సేవింప మొదలిడుడు మందు సేవించుటకు ముందు మీ తూనికచూచి తర్వాత వారముతాలి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని బుజావుచేయు రెవనికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషులకేమి విజృంభించుటకు యింతకంటె వేరెవ్వి లేవు.

30 దినాలు సీసా 5_0_0
15 దినాలు ,, 3_0_0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు.

యుద్ధపురాణం

రష్యా

కెర్చ్:— తూర్పురంగంలోని కెర్చ్ ద్వీపకల్పాన్ని పూర్తిగా స్వాధీనపెట్టుకున్నామని జర్మనీ ప్రకటించింది. ఇంకా కెర్చ్‌పట్టణంలో యుద్ధం జరుగుతూన్నదని రష్యా అంటున్నది. కాని కెర్చ్ ద్వీపకల్పం పట్టుకొన్నదే నిజమైతే అక్కడనుండి తూర్పుగా క్యూబాన్ నదిమీద పోతే గ్రాస్నాయ్ కేషియాకు పశ్చిమోత్తరంగా వుండే గ్రాస్నోడర్ చమురుగనులమీదకు హిట్లరు దండయాత్ర సాగించవచ్చును. కాని రష్యా మహాస్త్రసన్నాహంతో హిట్లరుదృష్టిని ఖర్కోవ్ వైపుకు తిప్పుతున్నది.

ఖర్కోవ్:— కీవురాష్ట్ర ఉత్తరసరిహద్దునున్నూ, డొనెట్జ ప్రాంతంలో పారిశ్రామిక ముఖ్యపట్టణమున్నూ అయిన ఖర్కోవ్, జర్మన్ స్వాధీనంలో వున్నది. యింత పెద్ద ఎముకలు కొరికే చలిలో గూడా దీన్ని జర్మన్ రక్షించుకొన్నది. నేడు రష్యాసైన్యాధిపతి టిమోషెంకో లక్షలాది సైన్యాన్ని టాంకులను, భీకర ఫిరంగులను, దూకించి ఈరంగంలో ఘోరసంగ్రామం చేస్తున్నాడు. ఇక్కడనుండి తూర్పుగా కాకసస్‌మీదకు సాగాలని హిట్లరు వేసుకున్న వేసంగియుద్ధ వ్యూహాలన్నీ గాలిలో కొట్టుకుపోయేటట్లున్నవి. ఈపట్టణానికి సప్లయిలు కొనిపొయ్యే రోడ్డుమీద కీలకం కొల్లగొట్టి రష్యావారు. యిక్కడ శ్రీమాన్ హిట్లరుగారు వేసవికాల దెబ్బదీసే హుంకరింపుపోయి దెబ్బకాయునే పరిస్థితుల్లోకి లేలాడు కాని ఎంత నష్టాన్నైనా భరించి ఖర్కోవ్‌లో పరపురక్కం చుకునే సన్నాహంలో మాత్రమున్నాడు.

రష్యాలో, ఇతరరంగాలంతే ప్రధాన్యత వహించడం లేదు.

బర్మా - చైనా

బర్మాలోయుద్ధం పూర్తి అయినట్లు అనుకోవడానికి లేదు. ఇంకా కొంత ప్రతిఘటన ఉన్నట్టే.

కానిఇండో చైనా - బర్మాసరిహద్దునున్నూ, బర్మాలోనున్నూ, జపాన్ వాడు విపరీతబలాన్ని చేర్చడం, యూనాన్ రాష్ట్రములోకి చొచ్చుకపోవడం చూస్తే జపాన్ వాడు ముందు చైనామీదకు పోతాడా అనిపిస్తున్నది.

పసిఫిక్

పసిఫిక్ సముద్రంలో ఈవారం విశేషాలేమీ లేవు. మెడగాస్కర్‌ను బ్రిటీషువారు పట్టుకొన్నందున, సిలోనును జపాన్ వాడు ఆక్రమిస్తాడాఅని మిలిటరీవూహలున్నవి. కాని భౌతికంగా యేసన్నాహమూ లేదు.

ఆస్ట్రేలియావద్ద కోరల్ సముద్రంలో గతపక్షంలో జరిగిన నౌకాయుద్ధంతో పూర్తిగా జపాన్ కోరలుపీకినట్లు అనుకోరాదు. అదేమాట ఆట్లీ మంత్రి పార్లమెంటులోగూడా అన్నారు. కావున ఆస్ట్రేలియా యుద్ధభయం అట్లనే వున్నది. కాని ఆస్ట్రేలియాపక్షంలో భారమంతా అమెరికావారే వహించి సర్వసన్నాహంలో సంసిద్ధంలో వున్నారు.

కీలకస్థానాలు:

మెడగాస్కర్, జిబ్రాల్టర్, డాకర్, మార్టినిక్ దీవులు యుద్ధప్రధానములైన కీలకస్థానమైన దీవులు. మెడగాస్కర్‌ను బ్రిటిషువారు పట్టుకున్నారు. కావున హిందూమహాసముద్రంలో మనవారికి వుపద్రవం తగ్గింది.

జిబ్రాల్టరు స్పెయిన్ స్వాధీనంలోవుంది. మధ్యధరాసముద్రానికి యిది తాళం. కాని దీనిమీదయిం ఇప్పుడేమీ తలపెట్టినట్టు లేదు. దీనికి కావలసినంత ఆమేరాయ్య బలమున్నది. ఇక పోతే డాకర్, మార్టినిక్ దీవులున్నవి. డాకర్ ఆఫ్రికాఖండానికి పడమర కొమ్మున్నది. యిది ఫ్రెంచివారిది. అమెరికా - ఇంగ్లాండు వారికి కేప్ఆఫ్ గుడ్ హోప్ దాటుకొని రావాలంటే ఈ డాకర్ మార్గాన రావాలి. ఇది ఎప్పుడైనా ప్రమాదకరం. మరొకటేమిటంటే మార్టినిక్ దీవులనేవి దక్షిణఅమెరికాకు తూర్పునఉన్నవి. అమెరికావారి తూర్పు, పశ్చిమ సరిహద్దులను కలిపే పనామాకాల్వకు సమీపంలో ఉన్నవి. యివి ఫ్రెంచివారివి. యిక్కడనుండి యుద్ధనౌకలు - సబ్‌మెరైన్‌లు అమెరికా తూర్పు కోస్తాకు, పనామాకాల్వకు అపాయం కలిగించవచ్చు; కలిగిస్తున్నవికూడా. ఈదీవులనుండి తూర్పుగా డాకరుకు ఏ 2 వేలమైళ్లకంటే దూరంలేదు. కావున అక్షరాజ్య సన్నాహం డాకర్‌మీదుగా మార్టినిక్ దీవుల్లో చేరి అమెరికాకు అపాయం కల్గించవచ్చు యిన్నాళ్లు ఫ్రెంచిప్రభుత్వం పెటైన్ మంత్రిచేతులలోవున్నందున, పెటైన్ మంత్రి హిట్లరుకులొంగనందున భయంలేకుండె. యిప్పుడో హిట్లరుకు తోలుబొమ్మ లావల్ మంత్రిత్వానికి వచ్చినందున అమెరికాభయపడి ముందు జాగ్రత్త కోసం ఫ్రాన్సుప్రభుత్వానికి ముక్కుకు గాలంవేసి లాగుతున్నది. యుద్ధం అయ్యేవరకు మార్టినిక్ దీవులవిషయంలో తాను చెప్పినట్లు నడవాలనీ, తన పర్యవేక్షణక్రింద ఉండాలంటున్నది. లేకుంటే అమెరికా ప్రభుత్వం ఆక్రమించుకొంటుంది. కాని ఇవ్వరికి రాజీసంభాషణలు యింకా సాగుతూనే ఉన్నవి.

ఇంగ్లాండు:

మిత్రవర్గరాజ్యాల్లోఅంతా హిట్లరుకు రెండోరంగాన్ని కల్పించమని గోలపెడుతున్నారు. మేడే వుత్సవంనాడు రష్యానాయకుడు స్టాలిన్‌గూడా అదే అభిప్రాయాన్ని చెప్పాడు. మొన్న పార్లమెంటులోనూ, క్రిప్సుగారి బ్రిస్టల్ ఉపన్యాసంలోగూడా ఆసూచనలున్నవి. దీనికితగ్గట్టు అమెరికానుండి విపరీతమైన సైన్యనివహం ఈవారంలో వుత్తరఐర్లండులో దిగింది. కావున ఇంగ్లాండు ఈనాడు హిట్లరుయెత్తివస్తే అతగాడి బుడమార్చడానికిగాని, హిట్లరు వెన్నుప్రక్క పోటు పొడవడానికి సమర్ధనీయంగావుంది.

ఇండియా

అస్సాం తూర్పుపట్టణాలపైన జపాను బాంబులు రాల్చినవి మే 10, 16, 18 తేదులలో బాంబులుపడ్డట్టు తెలుస్తున్నది.

కావున జపాన్ వాడు ఇటు ఇండియామీదకు వస్తాడా, అటు చైనామీదకుపోతాడా జోస్యం చెప్పడానికి కిల్లేసంగావుంది.

ఉపసంహారం

ఈవారంలో యుద్ధసమాఖ్య తెలిస్తే బర్మావిషయం గతవారంకంటే విశేషాలేమీ లేవు. చీనాలో జపాన్ వాడు యీవారంలో అంత ఎక్కువగా పాడిచి గెలిచిందేమీ లేదు. ఈ వారంలో ఇండియాలో అస్సాంమీద ఏవో కొన్ని పట్నాలమీద కొద్ది బాంబుమాత్రం రాల్చి పోయ్యాడు. ఇక పోతే రష్యాలో కర్చ్‌ద్వీపకల్పాన్ని గెలు ఆక్రమించుకున్నానని హిట్లరంటాడు, ఖర్కోవ్ వద్ద ముఖ్యరోడ్డుమీద మేము తైలాయించామని రష్యావారంటారు.

కావున ఈవారంలో సమాఖ్యలు జాస్తి మార్పులేమీ కనపించలేదు.

ఇండియాలో వర్కుషాపులు, ఫ్యాక్టరీల కార్ఖానాల్లో 120,000 మంది పనిచేస్తున్నారు.

రైల్వేశాఖలో సుమారు 700,000 మంది పని చేస్తున్నారు.

1940-41 లో ఇండియాలో 25,384 పోస్టాఫీసులున్నవి.

1939-40 లో 666 రిజిస్టర్డు ట్రేడ్‌యూనియన్ సంఘాలు యిండియాలో వున్నవి. అందులో 500,000 మందికి సభ్యత్వంవుంది. అందులో 18,612 స్త్రీ సభ్యులున్నారు.

హిందూమహాసముద్రంలోవున్న మడగాస్కర్ దీవి సుమారు 1,000 మైళ్లు పొడవు. 350 మైళ్లు వెడల్పు. ఇది ప్రపంచంలోవున్న దీవుల్లో మూడోది. దీని వైశాల్యం 228,000 చదరపుమైళ్లు.

1940 జూన్‌లో మాల్టా మొదటిదాడిలో 2,000 హెచ్చరికలు దాటింది. అంటే ప్రతి 24 గంటలకు మూడుసార్లు హెచ్చరికలుజరిగాయన్నమాట. సుమారు 4,500 మాల్టావారి ఇళ్ళు నాశనమయాయి.

నెల్లూరు జిల్లా
సోవియట్ రష్యా, చైనా మిత్రమండలి
మహానిధి జమాఖర్చు లెక్క.

వివరాలవల్ల జమ రు 43-0-0		
ఖర్చులు:- తపాలాతంతి	రు 9- 3-0	
కాగితాలు	6- 5-0	
ప్రచారపుఖర్చు	10-15-3	
అప్పు	5-0-0	
వాలంటీరులు మొదలగునవి	3-7-0	
43-0-0	34-14-3	
	నిలవ 8-1-9	

— సోవియట్ మిత్రమండలి.

యాపద్యాపత కాంగ్రెస్ తీర్మానాలు.

ఆచార్య రంగాగారి సమర్థన.

పాకిస్థాన్ విషయంలో భారతకాంగ్రెసువారి తీర్మానాన్ని సమర్థిస్తూ ఇట్లు చెప్పిరి.

"ప్రజాక్షేమాన్ని కోరేవారు భారతదేశంలో మూడు పాకిస్థానరాజ్యాలను స్థాపించకలేరని ప్రయత్నాన్ని యెదిరించాలి. భారత ప్రపంచమంతా ఒక పెడరేషన్‌గా ఏర్పడి అందరూ ఒకేఒక ప్రపంచ స్వరాజ్యపరిధిలో నియమితం కావాలె. ఇలాంటి పాకిస్థాన్ విధానంవల్ల ప్రజాకంటక నష్టమందరు. ప్రస్తుత పరిస్థితులలో పాకిస్థాన్ యేర్పడింవంటే పరస్పర వైరుధ్యంగల రెండు రాజ్యాలు ఏర్పడవలసివస్తుంది. అంతేగాక మానవ వర్ణాలు వస్తాయి. ప్రజల దారిద్ర్యము అధికమౌతుంది. ప్రజలు నిర్భాగ్యముగా మరిభిరంగుల కాహుతికావలసివస్తుంది. వర్కింగ్ కమిటీ భారతదేశానికంతకు ఒకటేకూటమైన్యం చాలునే, రాజ్యాంగవిధానంలో కార్మికకర్షకులకు పూర్తి అధికారం, వెత్తనం ఇస్తామని ప్రకటించినట్లే, మన భారత కార్మికకర్షకులు ఈపాకిస్థాన్‌ను గూర్చి ఆలోచించగలరు. భారతదేశపు రాజ్యాంగ విశ్వాస నిశ్చితమై పోతేనాక రక్షణార్థం ఏర్పడుయటకు పోవ్వనుంటే నే ఈపాకిస్థానము విచారణ యోగ్యమగు విధానంకాగలదు

జన్నవాడ హరికథ

బ్రహ్మోత్సవసమయంలో, కామాక్షీతాయి సన్నిధానంలో, 14 తేది బెంగుళూరు, కె. లక్ష్మీరమణభాగవతార్ గారు "మర్కండేయచరిత్రము" హరికథను చెప్పిరి. పండితులు మెచ్చిరి, పామరులు చప్పట్లు కొట్టిరి. మేనేజరు బలరామిరెడ్డిగారు ఆదరాభిమానాలతో సన్మానించిరి.

— ఒక ప్రేక్షకుడు.

WANTED

Applications are invited for the appointment of three Minor Irrigation Overseers in the Nellore District on a pay of Rs. 50-2½-100 and a Fixed travelling allowance of Rs. 19-12-0 per mensem. The appointment will, for the present, be a temporary one for one year but is likely to continue. Applications should reach the Collector before 5—6—42.

B. W. Day,
Collector.

Nellore
21—5—42

కేరళ విలాస్ ట్రంకురోడ్డుకు మారింది.

బారకాసులో వుండిన 'కేరళవిలాస్' మిలిటరీ హోటలు ట్రంకురోడ్డులోని సౌందర్యమహల్ అనే భవనంలోకి 7-5-42 నుండి మారింది.

నెల్లూరులో బ్రాహ్మణేతరులకు అన్ని సౌకర్యాలు కూర్చే హోటలిదొక్కటే. ఇందు కాఫీ, ఫలహారాలు, భోజనము, పేక్షి, స్నానము, మిద్దెమీద ఎలెక్ట్రిక్ పంకాలతోఅమర్చిన గదులు ఉన్నవి.

తామునెల్లూరువచ్చినప్పుడు తప్పక మాహోటలుకు దయచేసి, మాయాతిథ్యాన్ని స్వీకరించి, మమ్ము ప్రోత్సహించ ప్రార్థన.

ఇట్లు,
పి. నారాయణ నాయర్,
ప్రొప్రయిటరు.

నెల్లూరు
7—5—42

Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Dandavari St, Nellore